# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 20-2-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:158 పేజీలు:6 వెల: రూ.1/-


### చురక

మళ్ళీ మేమే రాజులం
మత రాజ్యానికి దాసులం
వికసిత భారత శ్వాసులం
విస్తృత ప్రజలకు భాసులం.

ఏదేమైనా ఏకస్వామం
ఏలికే దేశం ఇక ఖాయం
మిన్నకఉంటే ప్రజాస్వామ్యం
మనుగడే అంతా మాయం



-వేల్పుల నారాయణ
9440433475

## మూసీ అభివృద్ధిపై సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 19:మూసీ నది పరీవాహక ప్రాంతం అభివృద్ధిపై నానక్‌రామ్‌గూడ హెచ్ఎండీఏ కార్యాలయంలో అధికారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. మూసీ రివర్ బౌండరీస్ లొకేషన్ స్కెచ్‌తో పాటు పలు వివరాలను అధికారులు సీఎంకు వివరించారు. మూసీ అభివృద్ధిపై వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు కసరత్తు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఇందుకు ముందుగా మూసీ క్లీనింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నగరంలోని చారిత్రక కట్టడాలను కలుపుతూ ఉండేలా మూసీ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలన్న చెప్పారు. అధికారులకు పని విభజన చేసి మూసీ నదీ పరివాహక అభివృద్ధికి చర్యలు వేగవంతం చేయాలని సూచించారు.

## శంకర నేత్రాలయంలో క్యాటరాక్ట్ ఆపరేషన్లు.. వినియోగించుకోవాలన్న మంత్రి కోమటిరెడ్డి..




హైదరాబాద్, ఫిబ్రవరి 19:కంటి చూపుతో ఇబ్బంది పడుతున్నవారికి ఉచితంగా క్యాటరాక్ట్ ఆపరేషన్ చేయనున్న శంకర నేత్రాలయం సేవలను అందరూ వినియోగించుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రజలను కోరారు.. యూసుఫ్ గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి అడిటోరియంలో కంటి వైద్య శిబిరాన్ని సోమవారం నాడు ఆయన ప్రారంభించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ, శంకర్ నేత్రాలయం గొప్ప కార్యక్రమం చేస్తుందని ప్రశంసించారు.

తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదలను ఆదుకోవాలనే ఉద్దేశంతో రాజీవ్ ఆరోగ్య శ్రీని రూ.10 లక్షలకు పెంచామని చెప్పారు. గతంలో పేదలకు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో పథకాలను తీసుకొచ్చిందని తెలిపారు. వారం రోజుల పాటు ఉచితంగా క్యాటరాక్ట్ ఆపరేషన్ చేస్తున్నారని శంకర నేత్రాలయం హాస్పటల్స్ లో చేస్తున్నారని చెప్పారు. ఈ క్రమంలో సమయం సరిపోక, ఆపరేషన్ ఇక్కడ జరగకపోతే తన సొంత ఖర్చులతోనైనా పంపిస్తానని మంత్రి చెప్పారు.

ఇక సంపాదించింది అందరికీపంచాలన్నారు. అమెరికాలో చాలా మంది దానం చేస్తారని అయితే మన దేశంలో దానం చేసేవారు చాలా తక్కువ మంది ఉంటారన్నారు. అందుకే.. సంపాదించినది పంచమని అందరికీ చెబుతానన్నారు. కొంచెం బిజీగా ఉండడం వల్లే సినిమా వాళ్లను కలవడం కుదరడం లేదని..త్వరలో సినిమా కార్మికుల కష్టాలను కూడా తెలుసుకుంటానని చెప్పారు. 3 ఎకరాల స్థలంలో కార్మికులకు ఇళ్లు కట్టిస్తామని మంత్రి కోమటిరెడ్డి హామీ ఇచ్చారు.

### కనివిని ఎరుగని రీతిలో మేడారం జాతర..

# తల్లుల దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం

-జాతర నిర్వహణకు ప్రభుత్వం 110 కోట్లు మంజూరు.

-తల్లుల దర్శనానికి 2 కోట్ల భక్తులు రానున్నారు.

-మహా జాతరకు 6 వేల ఆర్టీసి బస్సులు.

-మీడియా సమావేశంలో మంత్రులు పొంగులేటి ,సీతక్క వెల్లడి.

ములుగు , ఫిబ్రవరి 19: ములుగు: ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీ గిరిజన జాతర ఈ నెల 21 నుంచి 24 వరకు జరుగనున్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను కనివిని ఎరుగని రీతిలో నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేసిందని రాష్ట్ర రెవెన్యూ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్ మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క,కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాల కొకసారి జరిగే సమ్మక్క సారలమ్మ మహా జాతరను అధ్బుతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 70 రోజుల క్రితం మార్పు కోసం,ప్రజల దీవెన తో సమ్మక్క,సారక్క తల్లుల దీవెనలతో తెలంగాణాలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందనీ అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో స్థానిక శాసనసభ్యులు సీతక్క ఆధ్వర్యంలో కానీ వినీ ఎరుగని రీతిలో జాతర జరుగుతుందనీ అన్నారు.

ఇప్పటి వరకు దాదాపు 50 లక్షల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారనీ తెలిపారు.ఒక పక్క అసెంబ్లీ నడుస్తున్న భక్తుల సౌకర్యం కోసం సీతక్క నిత్యం జాతర పనులను పర్యవేక్షిస్తూ అన్ని ఏర్పాట్లు చేసిందనీ, ప్రభుత్వానికి ప్రజల పట్ల ,భక్తుల పట్ల ఎంతో చిత్త శుద్ధి ఉందో తెలుస్తుం దన్నారు. గత ప్రభుత్వం మేడారం జాతరకు 75 కోట్లు కర్చుపెడితే ఈ ప్రభుత్వం నష్టాలలో ఉన్నా 110 కోట్లు మంజూరు చేసి జాతరను అద్భుతంగా ని ర్వ హి ా స్తు న్నా మ ని అన్నారు.అలాగేమహా జాతరకు 2 కోట్ల మంది భక్తులు జాతరకు తరలి రానున్నారనీ తెలిపారు.జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నీ ఏర్పాట్లు చేసిందనీ అన్నారు.

గత ప్రభుత్వంలో జాతరకు 3వేల బస్సులు నడిపితే కాంగ్రెస్ ప్రభుత్వం లో 6వేల ఆర్టీసీ బస్సులను నడుపుతున్నమని అన్నారు.ఎన్నికల హామీలలో చెప్పిన విధంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని తెలిపారు.జీరో టిక్కెట్టుపై ఇప్పటి వరకు 17 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారనీ అన్నారు.జాతర



నిర్వాహనకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 16 వేల మంది అధికారులు పనిచేస్తున్నారనీ తెలిపారు.పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపి 4వేల మంది పారిశుధ్య కార్మికులను నియమించామని,గతంలో మేడారం జాతరపై అనుభవం ఉన్న ఐదుగురు ఐఏఎస్ ,ఐపీఎస్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించామని తెలిపారు.

జాతరకు అనుసంధానం అయ్యే సుమారు 270 కిలో మీటర్ల రోడ్లు నూతనంగా నిర్మించామని తెలిపారు.రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న ఇందిరమ్మ రాజ్యం వచ్చిందనీ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ప్రభుత్వం చూస్తుందనీ అన్నారు.ప్రజల సౌకర్యార్థం మంచి నీరు, టాయ్ లెట్ లు వేల సంఖ్యలో ఏర్పాటు చేశామని, 4రోజులలో 2కోట్ల మంది భక్తులు దర్శించుకునే అవకాశం ఉందనీ అన్నారు.భక్తులు అధికారులకు సహకరించి నిదానంగా దర్శించుకొని తమ మొక్కులు చెల్లించుకోవాలనీ సూచించారు.గత ప్రభుత్వం లో నష్టపోయిన ప్రజల కోరికలను రాబోయే 5 సంవత్సరాలలో సీంతో రేవంత్ రెడ్డి సహకారం తో నెరవేరాలని అమ్మవార్లను కోరుకుందామని అన్నారు.

సమన్వయంతో జాతరను విజయవంతం చేస్తాం. మంత్రి సీతక్క.

మేడారం జాతరను మంత్రులు,అధికారులు ,ప్రజా ప్రతినిధులతో కలిసి సమన్వయం తో జాతరను విజయవంతం చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్ మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.జిల్లా ఇంఛార్జి మంత్రి గా ఉన్న నిరంతరం జాతర పనులను పర్యవేక్షిస్తూ సహకరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అమ్మ వార్ల ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఇప్పటికే పెద్ద ఎత్తున భక్తులు దర్శనం కోసం తరలి వస్తున్నారని,అన్ని శాఖల అధికారులు రెండు నెలల నుండి నిరంతరం వీధులలో ఉండి జాతర ఏర్పాట్లు చేస్తున్నారనీ తెలిపారు.భక్తులు, వీఐపీ లు అధికారులకు పోలీసులకు సహకరించాలన్నారు.మేడారం జాతరకు 1996 సంవత్సరం లోనే రాష్ట్ర పండుగ గా గుర్తింపు లభించిందనీ, కేంద్ర ప్రభుత్వం కుడా జాతీయ పండుగగా గుర్తించాలని అన్నారు.మేడారం జాతరకు సహకరించిన సీ.ఎం రేవంత్ రెడ్డి తో పాటు క్యాబినెట్ మంత్రులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.జాతర పూర్తయిన తర్వాత కర్చులన్ని ప్రజల ముందు పెడతామని ,మిగిలిన డబ్బులతో మేడారం జాతరకు శాశ్వత ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఎస్పి డా. షబరీష్,అడిషనల్ కలెక్టర్ శ్రీజ, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్, ఈవో రాజేందర్,ఉత్సవ కమిటీ చైర్మన్ అరెం లచ్చుపటేల్,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ , జిల్లా అధికారులు ,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బుధవారం నుంచి గ్రేటర్ బస్ ప్రయాణికులకు ఇక్కట్లే..

**- మేడారం జాతరకు గ్రేటర్ జోన్‌నుంచి 1800 సిటీబస్సులు**

**- హైదరాబాద్ నుంచి జాతరకు మరో 400 బస్సులు**

**- ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ నుంచి స్పెషల్ ఆపరేషన్స్**

హైదరాబాద్ ఫిబ్రవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); మేడారం జాతర ఎఫెక్ట్‌తో నగరంలోని సిటీబస్సు ప్రయాణికులకు ఇక్కట్లు తప్పేట్లు లేవు. ఈనెల 21 నుంచి ప్రారంభం కానున్న మేడారం జాతరకు గ్రేటర్ జోన్‌నుంచి 1800 సిటీబస్సులను నడిపించాలని నిర్ణయించారు. దీంతో గ్రేటర్ జోన్‌లో పరిధిలో బుధవారం నుంచి శనివారం వరకు 800 బస్సులు మాత్రమే తిరగనుండడంతో ఏమేరకు సేవలు అందిస్తాయనేది ప్రశ్నార్థకంగా మారింది.గ్రేటర్‌జోన్ వ్యాప్తంగా ప్రతిరోజు ఆర్టీసీ 2,640 బస్సులు నడుపుతూ 21 లక్షలమంది సిటీ ప్రయాణికులను చేరవేస్తోంది. ఈనెల 21నుంచి మేడారం సమ్మక-సారలమ్మ జాతర ప్రారంభ నేపథ్యంలో గ్రేటర్‌జోన్ నుంచి సోమ, మంగళ, బుధవారాల్లో వరుసగా 600 చొప్పున మొత్తం 1800 సిటీ బస్సులను జాతరకు వెళ్లే భక్తులకోసం ఆర్టీసీ కేటాయించింది.జాతరకు లక్షల సంఖ్యలో వెళ్లే భక్తులను దృష్టిలో పెట్టుకొని టీఎ?సఆర్టీసీ మొత్తం 6 వేల ప్రత్యేక బస్సులు నడుపుతోంది. జాతర ప్రాంగణానికి 20-30 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాంతాల నుంచి భక్తుల రద్దీకి అనుగుణంగా గ్రేటర్‌కు చెందిన సిటీబస్సులను నడపనున్నారు. ఈ బస్సులు ఈనెల 21నుంచి 24 వరకు అక్కడే ఉండి భక్తులకు సేవలందించనున్నాయి. దీంతో సోమవారం 2040 బస్సులు, మంగళవారం 1440 బస్సులు, బుధవారం నుంచి శనివారం వరకు గ్రేటర్ జోన్‌లో 800 బస్సులు మాత్రమే సిటీ ప్రయాణికులకు అందుబాటులో ఉండనున్నాయి. 70 శాతం సిటీబస్సులు జాతరకు తరలివెళ్లడంతో సిటీ ప్రయాణికులు ప్రత్యామ్నాయ ప్రయాణ మార్గాలు చూసుకోవాల్సి ఉంటుంది. మేడారం స్పెషల్ ఆపరేషన్స్‌కు బస్సులు వెళుండడంతో సిటీ ప్రయాణికులు తమకు సహకరించాలని ఆర్టీసీ అధికారులు కోరుతున్నారు.మేడారం జాతరను పురస్కరించుకుని నగరంలోని పలు ప్రాంతాల నుంచి ఈనెల 19 నుంచి శనివారం వరకు ఆర్టీసీ 4 వందల ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు రంగారెడ్డి రీజినల్ మేనేజర్ ఎ.శ్రీధర్ తెలిపారు. ఎంజీబీఎస్, జూబ్లీ బస్‌స్టేషన్, ఉప్పల్ ప్రాంతాల నుంచి ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు తెలిపారు.

## సర్వజీవుల జీవనవాహిని పర్యావరణం

**- పర్యావరణ పరిరక్షణ బాధ్యతగా తీసుకోవాలి**

**- 'ఎన్విరాన్మెంట్ యాక్టివిస్ట్' తాజా సంచికను ఆవిష్కరించిన సిట్ జాయింట్ కమిషనర్**




హైదరాబాద్ ఫిబ్రవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: పర్యావరణం పరిరక్షణ తోనే భావితరాల మనుగడ సాధ్యమని, పర్యావరణం అనేది సర్వజీవుల జీవన వాహిని అని సీనియర్ ఐపీఎస్ అధికారి, సిట్ మరియు క్రైమ్స్ జాయింట్ కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో రూపొందించిన "ఎన్విరాన్మెంట్ యాక్టివిస్ట్ " మాసపత్రిక ఫిబ్రవరి సంచికను సోమవారం ఆయన బషీర్బాగ్ లోని సిట్ కార్యాలయంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...ఇవాళ పర్యావరణ సమతుల్యత లోపించి అనేక అనర్థాలు ఎదుర్కొంటున్నామని, వాటి భారిన పడకుండా భావితరాలు మనుగడ సాగించాలి అంటే పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం మానవ ధర్మం కూడా అని అభిప్రాయ పడ్డారు. ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ లాంటి సంస్థలు ఆదిశగా అడుగులు వేయడం సామా జిక శుభపరిణామమన్నారు. పత్రిక ద్వారా ప్రజల్లో ప్రకృతి- పర్యావరణ పట్ల చైతన్యం కోసం కృషి చేస్తున్న పత్రిక సంపాదకులు రంగయ్య ను ఈ సందర్భంగా రంగనాథ్ అభినందించారు.

### నేటి కందం- నేటికి అందం

ఆమనులను ప్రజల కిడగ
ప్రేమామృత మందజేయ విశ్వములోనన్
సామాజిక న్యాయమ్మును
ధీమంతము జేయు నేటి దినమును దలతున్
(ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం)



-రాధశ్రీ
సెల్:9494481210

## గృహజ్యోతి దరఖాస్తుల పరిశీలన మరో రెండు రోజుల్లో పూర్తి చేసేలా డిస్కం చర్యలు

**- మొత్తం కనెక్షన్లు 19.85లక్షలు.. ఇప్పటికే 12 లక్షల వివరాలు అప్‌డేట్**

హైదరాబాద్ ఫిబ్రవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: గ్రేటర్‌లో గృహజ్యోతి దరఖాస్తుల పరిశీలన మరో రెండు రోజుల్లో పూర్తి చేసేలా డిస్కం చర్యలు తీసుకుంటున్నది. గ్రేటర్ జోన్ 9 సర్కిళ్లలో 'గృహజ్యోతి' కింద 19.85 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తుల్లో రేషన్/ఆధార్‌కార్డు నంబర్లను పరిశీలించి ఆదివారం నాటికి 12లక్షల కనెక్షన్ల వివరాలను అప్‌డేట్ చేశారు. విద్యుత్ కనెక్షన్‌తో సంబంధిత వినియోగదారుడి ఆధార్ నంబర్ జతచేస్తూ వందశాతం స్పాట్ బిల్లింగ్ మెషీన్లలో వివరాలను అప్‌డేట్ చేస్తున్నారు. వీటిని ఈనెల 20నాటికి పూర్తి చేసేలా అధికారులు సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. వివరాల నమోదులో ఎవరికైనా ఇబ్బందులుంటే సమీపంలోని విద్యుత్ కార్యాలయాలకు వినియోగదారులు వెళ్తే అధికారులు సమస్యలు పరిష్కరిస్తారని ఉన్నతాధికారులు చెబుతున్నారు.

## ఆర్మీ కొత్త వైస్ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది బాధ్యతలు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఆర్మీ కొత్త వైస్ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నార్తర్న్ ఆర్మీ కమాండర్‌గా పనిచేసిన ఆయన లెఫ్టినెంట్ జనరల్ ఎంవీ సుచీంద్ర కుమార్ స్థానాన్ని భర్తీ చేశారు. జమ్ముకశ్మీర్ ఉధంపూర్‌లోని నార్తర్న్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ఎంవీ సుచీంద్ర కుమార్ నియమితులయ్యారు.కాగా, ఆర్మీ కొత్త వైస్ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, దీనికి ముందు నేషనల్ వార్ మెమోరియల్ వద్ద అమర వీరులకు నివాళులు అర్పించారు. అలాగే కొత్త బాధ్యతలు స్వీకరించే ముందు గార్డ్ ఆఫ్ హానర్ అందుకున్నారు. ప్రస్తుత ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే ఈ ఏడాది మే 31న పదవీ విరమణ చేయనున్నారు. ఆర్మీ చీఫ్‌గా ఆయన స్థానాన్ని భర్తీ చేయడంలో లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ముందున్నట్లు తెలుస్తున్నది.

## ఐదేళ్లపాటు పలు రకాల పంటలను కనీస మద్దతు ధరకు కొనుగోలు

**-హామీ ఇచ్చిన కేంద్రం ప్రభుత్వం**

**-కొనుగోళ్లపై ఎలాంటి పరిమితి ఉండదు.. దీని కోసం ఒక పోర్టల్ కూడా అభివృద్ధి చేస్తాం**

**-వాణిజ్య మంత్రి పీయూష్ గోయెల్ వెల్లడి**

**-ఢిల్లీ శివారులో రైతులు చేపట్టిన ఆందోళనలు సత్ఫలితాలు**

న్యూఢిల్లీ ఫిబ్రవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తమ డిమాండ్ల సాధనకు ఢిల్లీ శివారులో రైతులు చేపట్టిన ఆందోళనలు సత్ఫలితాలనిస్తున్నాయి. రైతులు డిమాండ్లలో ఒకటైన కనీస మద్దతు ధరకు కేంద్ర ప్రభుత్వం కీలక ప్రతిపాదన చేసింది. ఐదేళ్లపాటు పలు రకాల పంటలను కనీస మద్దతు ధర(ఓూఖ)కు కొనుగోలు చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది.

ఈ మేరకు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. ఢిల్లీ చలో పేరిట ఆందోళన చేపట్టిన రైతులతో కేంద్రం జరిపిన నాలుగో విడత చర్చలు ముగిశాయి. ఆదివారం రాత్రి రైతు నేతలతో కేంద్రం తరఫున వ్యవసాయశాఖ మంత్రి అర్జున్ ముండా, వాణిజ్య మంత్రి పీయూష్ గోయెల్, హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ చర్చలు జరిపారు. రైతులు, కేంద్రం మధ్య జరిగిన ఈ చర్చల్లో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా పాల్గొన్నారు. ఆదివారం రాత్రి 8.15 గంటలకు ప్రారంభమైన ఈ చర్చలు సోమవారం తెల్లవారుజామున ఒంటి గంటకు వరకు ముగిశాయి.సమావేశం అనంతరం పీయూష్ గోయెల్ మాట్లాడుతూ.. "రైతులతో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత ఐదేళ్లపాటు పప్పు ధాన్యాలు, మొక్కజొన్న, పత్తి పంటలను ప్రభుత్వ ఏజెన్సీలు కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తాయని మా బృందం ప్రకటించింది. మినుములు, మైసూర్ పప్పు, కందులు, మొక్కజొన్న పండించే రైతులతో ఎన్‌సీసీఎఫ్, ఎన్ఏఎఫ్ఈడీ వంటి సహకార సంఘాలు ఒప్పందం కుదుర్చుకుంటాయి. కొనుగోళ్లపై ఎలాంటి పరిమితి ఉండదు. దీని కోసం ఒక పోర్టల్ కూడా అభివృద్ధి చేస్తాం. దీంతో పంజాబ్‌లో వ్యవసాయానికి రక్షణ లభిస్తుంది. భూగర్భ జలమట్టాలు మెరుగవుతాయి. సాగు భూములు నిస్సారంగా మారకుండా ఉంటాయి." అని తెలిపారు. ఇక ప్రభుత్వ ప్రతిపాతనపై నిపుణుల అభిప్రాయం తీసుకున్న తర్వాత తమ భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని రైతు నాయకుడు సర్వన్ సింగ్ పంధేర్ తెలిపారు.

మరో రెండు రోజుల్లో తమ ఇతర డిమాండ్లు కూడా పరిష్కారమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.కాగా కనీస మద్దతు ధరతోపాటు రుణమాఫీ, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని, రైతులు, రైతు కూలీలకు పెన్షన్ ఇవ్వాలని, నిరసనల సందర్భంగా వారిపై పెట్టిన పోలీసు కేసులను ఉపసంహరించుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి కేంద్రం కనీస మద్దతు ధరకే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మిగతావాటి గురించి ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అయితే కనీస మద్దతు ధరకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ప్రస్తుతానికి రైతులు తమ ఆందోళనను విరమించనున్నారు. అయితే తమ డిమాండ్లన్నీ నెరవేర్చకుంటే ఫిబ్రవరి 21న పాదయాత్రను పునఃప్రారంభిస్తామని రైతులు తెలిపారు.

## అప్పటి వరకు బస్సుల కొరత తప్పదు : మంత్రి పొన్నం ప్రభాకర్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 19:(నేటినిజం ప్రతినిధి): ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం బోయి నపల్లి మండల కేంద్రంలో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. రానున్న రోజుల్లో డబల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు చేస్తామన్నారు. ముంపు గ్రామాల సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చారు.

గాంధీజీ, ఛత్రపతి శివాజీల ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమ్మక్క, సారలమ్మ జాతరకు ఆరు వేల బస్సులు కేటాయించామని పేర్కొన్నారు. అందుకే గ్రామాల్లో ఈ నెల 25 వరకు బస్సుల కొరత ఉంటుందని తెలిపారు. నేను ఎంపీగా ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధి నేటికి కనిపిస్తుందని చెప్పారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

## అంగన్‌వాడీల వేతనాలు ఒకటో తారీఖున చెల్లించండి : ఆడెపు వరలక్ష్మి

హైదరాబాద్, ఫిబ్రవరి 19:సకాలంలో వేతనాలుపడక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని, అంగన్‌వాడీలకు సకాలంలో జీతాలు చెల్లించాలని అంగన్‌వాడీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆడెపు వరలక్ష్మిఅన్నారు.

ఈ మేరకు సోమవారం మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ కాంతి వెస్లీని కలిసి వినతి పత్రం అందజేశారు.

గత రెండు నెలలుగా గౌరవ వేతనాలు పడక అంగన్‌వాడీ టీచర్లు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.

ప్రతి నెల ఒకటో తేదీనే గౌరవ వేతనం, ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్నట్లుగా అదే రోజు చెల్లించాలని వారు కమిషనర్‌ను కోరారు.

కాగా, బడ్జెట్ కారణంగా వేతనాలు ఆలస్యం అయిందని ఈ వారం రోజుల్లో వేతనాలు అందరికి వేస్తామని కమిషనర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు కోయేటి రేణుక, బానోత్ లత, తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయాన్ని సహిస్తే సామాజిక న్యాయం మంటగలుస్తుంది..!

## (20 ఫిబ్రవరి 'ప్రపంచ సామాజిక న్యాయ దినం' సందర్భంగా)

డిజిటల్ ప్రపంచంలో ఆర్థిక వ్యవస్థ పరిపుష్టి, అసమానతల తొలగింపు, శాంతి భద్రతల స్థాపన, సుస్థిర సమగ్రాభివృద్ధి లాంటి కనీస అవసరాలను కార్యరూపంలోకి తేవడానికి సామాజిక న్యాయం దోహదపడుతుందనేది వాస్తవం. అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ సమాజాభివృద్ధి, సామాజిక న్యాయం సుసాధ్యం కావడానికి పేదరిక నిర్మూలన, మానవ హక్కుల పరిరక్షణ, లింగ సమానత్వ సాధన, నిరుద్యోగాన్ని నిలువరించడం, సామాజిక భద్రత, ఆర్థిక అసమానతల తొలగింపు, జనాభా నియంత్రణ, నిరక్షరాస్యత నిర్మూలన లాంటి ముఖ్య అంశాలు దోహదపడతాయని నమ్మిన ఐరాస, అంతర్జాతీయ కార్మిక సంస్థ (అంతర్జాతీయ లేబర్ ఆర్గనైజేషన్, ఐయల్ఓ) 2009 నుంచి ప్రతి ఏటా 20 ఫిబ్రవరిన 'ప్రపంచ సామాజిక న్యాయ దినం' పాటించడం జరుగుతోంది. 26 నవంబర్ 2007న ఐరాస తీసుకున్న తీర్మానం ప్రకారం సామాజిక న్యాయం సిద్ధించటానికి అందరికీ ఉద్యోగ ఉపాధుల కల్పన, సామాజిక రక్షణ, రాజ్యాంగ హక్కులు – బాధ్యతలు, సమసమాజ స్థాపన చర్యలు ఉపరిస్థాయిని సభ్య దేశాలకు పిలుపును ఇస్తున్నది. పేదరిక నిర్మూలన, గ్లోబల్ పౌరసత్వం, మానవ హక్కుల పరిరక్షణ ప్రాధాన్యతలను అవగాహన కల్పించుటలో విద్యార్థులకు బాల్యదశ నుంచే కృషి చేయాలని ఐరాస కోరుతోంది. కరోనా కల్లోలంలో ఆదాయ వనరుల కల్పన, అందరికీ (మహిళలు, పేదలు, వలస కూలీలు నైపుణ్యాలకు తగిన ఉద్యోగ ఉపాధుల కల్పన, శ్రమ దోపిడిని కట్టడి చేయడంతో సమాజంలో శాంతి స్థాపన జరుగుతుంది.

### సమాన అవకాశాల ద్వారా సామాజిక న్యాయం:

ప్రపంచ సామాజిక న్యాయ దినం-2024 నినాదంగా "అవరోధాల్ని అధిగమిస్తూ అవకాశాల కల్పన ద్వారా సామాజిక న్యాయం" తీసుకోబడింది. నేటి బాలలే రేపటి పౌరులని భావించి సామాజిక న్యాయ అవశ్యకతను వివరించడానికి అందుబాటులో ఉన్న ప్రచార మాధ్యమాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి. ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అందరూ ఆర్థికంగా సమగ్రాభివృద్ధి చెందినపుడు మాత్రమే శాంతియుత సమాజం, సామాజిక న్యాయం వికసిస్తుందని నమ్మాలి. ప్రపంచవ్యాప్తంగా 2 బిలియన్ల అభాగ్యులు, అందులో 40 కోట్ల యువత (15-29 వయస్సు) కడు పేదరికంలో మగ్గుతున్నారని, వీరిలో 40 శాతం మందికి సరైన ఉద్యోగ ఉపాధులు దొరకడం లేదని తేలింది. అంతర్జాతీయంగా 25.8 కోట్ల అంతర్జాతీయ వలసదారులు ఉన్నారని, వీరిలో 44 శాతం మహిళలే ఉన్నారని ఐయల్ఓ అంచనా వేసింది.

### సామాజిక న్యాయం ఎండమావేనా !

అర్హతకు తగిన పని, పనికి తగిన వేతనం లభించని సమాజంలో సామాజిక న్యాయం ఎండమావిగా, హింసాత్మక సంఘర్షణలకు ఆజ్యం పోసే రాజ్యంగానే మారుతుంది. మానవ హక్కుల ఉల్లంఘనలు, కృత్రిమ సామాజిక అవరోధాలు, కులమత విభేదాలు, లింగ అసమానతలు, వలస కూలీల దీనస్థితులు, ఆర్థిక అసమానతలు, దివ్యాంగుల సమస్యలకు సరైన సమాధానం చూపించగలిగినపుడు మాత్రమే సమాజంలో సామాజిక న్యాయం వర్ధిల్లుతుందని ప్రపంచ దేశాలు నమ్మి చర్యలు తీసుకోవాలి. వయసు, వర్ణం, కులం, మతం, జాతి, పేదరికం, నిరుద్యోగం, వర్గం, ప్రాంతం, లింగం, సంస్కృతి సంప్రదాయాలు లాంటి అభివృద్ధి నిరోధకాలు రాజ్యమేలినంత వరకు సామాజిక అన్యాయం పెరిగి అశాంతి, అసహనాలు బయట పడతాయని గమనించాలి. ప్రపంచ దేశాల మధ్య సామాజిక న్యాయం, సంఘీభావం, సమానత్వం, సామరస్యం నెలకొన్నపుడు మాత్రమే విశ్వశాంతి సుసాధ్యం అవుతుందని ఐరాస పిలుపును ఇస్తున్నది. 'అందరికీ సమాజం, సమాజాభివృద్ధిలో అందరూ' అనే సూత్రం ఆధారంగా ప్రభుత్వ పథకాలు రూపొందించాలి. ఉద్యోగ ఉపాధులు పెరిగితే సామాజిక న్యాయం సిద్ధిస్తుంది.

అజ్ఞానం పెరిగినపుడు, పేదరికం కోరలు చాచినపుడు, వివక్ష రాజ్యమేలినపుడు, అన్యాయమే నియమం అయినపుడు సమాజంలో అలజడి, హింస, అశాంతులు నెలకొంటాయి. అన్యాయాన్ని సహించిన సమాజంలో హింస చెలరేగుతుంది. ఆర్థిక అసమానతల చెదలును చెరుపుతూ సామాజిక న్యాయాన్ని సమాజంలో ప్రతిష్ట చేద్దాం.



డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

# నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కమ్యూనికేషన్ ఫైనాన్స్ సెంటర్ ఫర్ డబ్ల్యూ టీ ఓ స్టడీస్ భాగస్వామ్యంతో వాటాదారులందరినీ ఒక చోట చేర్చే ప్రత్యేక చొరవ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కమ్యూనికేషన్ ఫైనాన్స్ (ఎన్ ఐ సి ఎఫ్ ) మరియు సెంటర్ ఫర్ డబ్ల్యూ టీ ఓ స్టడీస్ (సీ డబ్ల్యూ ఎస్), సీ ఆర్ ఐ టీ, ఐ ఐ ఎఫ్ టీ సంయుక్తంగా భారతదేశంలో వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూ టీ ఓ ) ఐ టీ ఏ -1 మరియు ఐ టీ ఏ- ఈ సమస్యలు మరియు ఎలక్ట్రానిక్స్ ఢ టెలికాం రంగంపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించాయి. అంతర్జాతీయ వాణిజ్యం యొక్క సంక్లిష్ట అంశాలపై అవగాహన మరియు నైపుణ్యాన్ని పెంపొందించడానికి సహకార ప్రయత్నాన్ని లక్ష్యంగా చేసుకున్న వర్క్‌షాప్ ఈ రోజు ముగిసింది.

ఈ వర్క్‌షాప్‌లో పలు సంఘాలు, విద్యావేత్తలు, పరిశ్రమల నిపుణులు పాల్గొన్నారు.

శ్రీ మనీష్ సిన్హా, సభ్యుడు (ఆర్థిక), టెలికమ్యూనికేషన్స్ విభాగం, ఎన్ ఐ సి ఎఫ్, ఘితోర్ని, న్యూ ఢిల్లీ లో రెండు రోజుల వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. శ్రీ సిన్హా తన ప్రారంబోపన్యాసం లో, డబ్ల్యూ టీ ఓ లో స్థానాలను బలోపేతం చేయడంపై నిర్దిష్ట దృష్టితో, క్లిష్టమైన చర్చల ప్రక్రియలను నిర్వహించడంలో యోగ్యత అంతరాన్ని తక్షణమే పరిష్కరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

ప్రైవేట్ రంగానికి చెందిన ప్రతినిధులు మరియు డబ్ల్యూ టీ ఓ నిపుణులు డబ్ల్యూ టీ ఓ లో వాణిజ్య సంబంధిత వాస్తవ విషయాలపై మరియు టెలికాం పరికరాలలో పీ ఎల్ ఐ తయారీదారులు దేశం మరియు టెలికాం రంగానికి ఎలా ప్రాతినిధ్యం వహించాలనే దానిపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

ప్రొఫెసర్ మురళి కల్లుమ్మల్, హెడ్ అడ్మినిస్ట్రేషన్ (సీ ఆర్ ఐ టీ) ఢ ప్రొఫెసర్ (సీ డబ్ల్యూ ఎస్), "డబ్ల్యూ టీ ఓ ఒప్పందాలు: నావా షెడ్యూలింగ్ మరియు ట్రాన్స్‌పొజిషన్ ట్రేడింగ్ కార్డ్‌ల సమస్యలకు ప్రత్యేక సూచన" మరియు ఐ టీ ఏ -1 మరియు ఐ టీ ఏ- ఈ విస్తరణకు సంబంధించిన భారతదేశ అనుభవాలను పంచుకున్నారు. డాక్టర్ ప్రీతమ్ బెనర్జీ, హెడ్ మరియు ప్రొఫెసర్ (సీ డబ్ల్యూ ఎస్ ), ప్రపంచ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ పై సెషన్‌ను నిర్వహించారు, పరిశ్రమ పోకడలు మరియు భారతదేశానికి వాటి ప్రభావం గురించి చర్చించారు.

శ్రీమతి శైలజా సింగ్, కన్సల్టెంట్ (సి టీ ఐ ఎల్ ), సీ ఆర్ ఐ టీ, ఇంటరాక్టివ్ సెషన్ ద్వారా "డబ్ల్యూ టీ ఓ యొక్క వివాద పరిష్కార వ్యవస్థ: డీ ఎస్ 582పై ప్రత్యేక దృష్టితో కూడిన ప్రక్రియ మరియు విధానాలు" గురించి వివరించారు.

రెండవ రోజు, నోయిడా ఎస్ ఈ జెడ్ డెవలప్‌మెంట్ కమిషనర్ శ్రీ బిపిన్ మీనన్, "నిర్దిష్ట ఎలక్ట్రానిక్ వస్తువులపై భారతదేశం యొక్క టారిఫ్ ట్రీట్‌మెంట్"పై అంతర్దృష్టులను పంచుకున్నారు. భారతదేశంలో ఎలక్ట్రానిక్స్ తయారీని పెంచే లక్ష్యంతో పరిశ్రమలు, విద్యాసంస్థలు మరియు ప్రభుత్వ ప్రతినిధుల కోసం ఒక సెషన్‌ను నిర్వహించారు.

వర్క్‌షాప్ ముగుంపు లో, శ్రీ బిపిన్ మీనన్, డాక్టర్ ప్రీతమ్ బెనర్జీ మరియు ప్రొఫెసర్ మురళీ కల్లుమ్మాల్ "ప్రపంచం మరియు భారతదేశం యొక్క ఎలక్ట్రానిక్ పరిశ్రమ యొక్క మొత్తం అంశాలు"పై ప్యానెల్ చర్చ మరియు ప్రశ్నోత్తరాల సెషన్ ద్వారా వారి దృక్కోణాలను పంచుకున్నారు. తేజస్ నెట్‌వర్క్ లిమిటెడ్, శామ్‌సంగ్ ఇండియా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, బ్లాటౌన్ ఇండియా, వివిడిఎన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఎంఎఐటి, యుఎస్‌పిఎఫ్‌టిఐతో సహా పరిశ్రమ సంఘాల వంటి పిఎల్ఐ (ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్) తయారీదారుల నుండి విస్తృతమైన ప్రశంసలను అందుకుంది. విధాన నిర్ణేతలు, పరిశ్రమల ప్రతినిధులు, సంఘాలు మరియు విద్యావేత్తలను బహిరంగ మరియు నిర్మాణాత్మకమైన ఆలోచనల మార్పిడి కోసం ఒకచోట చేర్చడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పడం ద్వారా ఇలాంటి మరిన్ని ప్లాట్‌ఫారమ్‌ల ఆవశ్యకతను వాటాదారులు నొక్కిచెప్పారు.

విధాన నిర్ణయాలకు మార్గనిర్దేశం చేయడంలో మరియు వ్యాపారాన్ని సులభతరం చేయడానికి అనుకూలమైన వాతావరణాన్ని పెంపొందించడంలో ఇటువంటి సహకార చర్చలు తప్పనిసరి అని గుర్తించబడ్డాయి.

# అవినీతి కేసులో పదవికి రాజీనామా చేసిన పోర్చుగల్ ప్రధాని

న్యూ డిల్లీ ఫిబ్రవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);అవినీతి కేసులో పోర్చుగల్ ప్రధాని ఆంటోనియో కోస్టాకు ఉచ్చు బిగుస్తోంది. దాంతో ఆయన తన పదవికి రాజీనామా చేశారు. గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు, లిథియం గనుల కుంభకోణాలకు సంబంధించి ఆరోపణలు రావడంతో కోస్టా ఇంటిపై ఇటీవల పోలీసులు దాడులు జరిపారు. ఈ దాడుల సందర్భంగా కోస్టా ముఖ్య సలహాదారుడిని పోలీసులు అరెస్టు చేశారు. అతడు ఇచ్చిన సమాచారం మేరకు కోస్టాపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ పరిణామాలన్నింటి నేపథ్యంలో కోస్టా తన ప్రధాని పదవికి రాజీనామా చేశారు. అయితే తాను ఎలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడలేదని కోస్టా చెబుతున్నారు. దర్యాప్తులో ఏం తేలినప్పటికీ తాను మళ్లీ ప్రధాని పదవి చేపట్టనని స్పష్టంచేశారు. మరోవైపు కోస్టా రాజీనామాను పోర్చుగల్ అధ్యక్షుడు మార్సెలో రెబెలో ఆమోదించారు. అదేవిధంగా పార్లమెంట్‌ను రద్దుచేసే ప్రక్రియను ప్రారంభించినట్లు రెబెలో తెలిపారు. దేశంలో మళ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించలేదన్నారు. అయితే సోషలిస్టులు మరో నేత ఆధ్వర్యంలో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతోంది.కాగా, ఆంటోనియో కోస్టా ఆధ్వర్యంలో పోర్చుగల్ దేశం వేగవంతమైన ఆర్థిక వృద్ధి సాధించింది. పర్యాటక రంగం పరుగులు పెట్టింది. పెట్టుబడిదారులకు పోర్చుగల్ గమ్యస్థానంగా మారింది.

# కాంగ్రెస్ హయాంలో విచ్చలవిడి అవినీతి : ప్రధాని మోదీ





న్యూ డిల్లీ ఫిబ్రవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: కాంగ్రెస్ హయాంలో అవినీతి రాజ్యమేలగా, తమ పదేండ్ల పాలనలో దేశంలో ఎలాంటి మెగా స్కామ్‌లు జరగలేదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఢిల్లీలో ఆదివారం పార్టీ జాతీయ సదస్సు 2024 రెండో రోజు బీజేపీ నేతలను ఉద్దేశించి ప్రధాని మాట్లాడుతూ విపక్ష నేతలు ఈసారి ఎన్డీయేకు 400 స్థానాలని నినాదాలు ఇస్తున్నారని, ఎన్డీయేకు 400 స్థానాలు వచ్చే దిశగా బీజేపీ 370 స్థానాలు పైగా గెలుచుకోవాలని ప్రధాని పిలుపు ఇచ్చారు.తాము మెగా స్కామ్‌లు, ఉగ్ర దాడుల నుంచి దేశాన్ని రక్షించామని యావత్ దేశం విశ్వసిస్తోందని అన్నారు. తాము పేదలు, మధ్యతరగతి ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు ప్రయత్నించామని చెప్పారు. అభివృద్ధి చెందిన భారత్ ఆవిష్కరణ దిశగా రాబోయే ఐదేండ్లు కీలకమని అన్నారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మలిచేందుకు అవసరమైన చర్యలను గత పదేండ్లలో చేపట్టామని ప్రధాని మోదీ వివరించారు. మనం అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగేందుకు ప్రతి ఒక్కరూ కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపు ఇచ్చారు.

# సైకిల్ పేదోడి చైతన్య రథం.. గ్లాస్ సామాన్యుడి వస్తువు-నారా లోకేష్



అమరావతి, ఫిబ్రవరి 19: రైతు ఆత్మహత్యలకు ఫ్యాన్ ఉపయోగపడింది. కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే 2వ స్థానం, రైతు ఆత్మహత్యల్లో 3 వ స్థానంలో రాష్ట్రం నిలిచింది. యువకులు ఆత్మహత్య చేసుకునేందుకు ఈ ఫ్యాన్ ఉపయోగపడుతోంది. భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్య చేసుకునేందుకు ఈ ఫ్యాన్ ఉపయోగపడుతోంది.. చేనేత కార్మికులు, చిన్న చిన్న కాంట్రాక్టర్లు కూడా ఈ ఫ్యాన్ కు ఉరేసుకుని చనిపోతున్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో 35 వేల మంది ఫ్యాన్ కు ఉరేసుకుని చనిపోయారు. అందుకే ఫ్యాన్ రెక్కలు విరిచి చెత్తబుట్టలో పడేయాలి" అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌అన్నారు. విశాఖపట్టణం ఉత్తర నియోజకవర్గంలో సోమవారం జరిగిన శంఖారావం సభలో సీఎం జగన్పైరెచ్చిపోయారు. ఈ సభలో లోకేష్మాట్లాడుతూ, సైకిల్, గ్లాస్, ఫ్యాన్ గురించి మాట్లాడారు.

### సైకిల్, గ్లాసు విలువ పెత్తందారులకు అర్థం కావు..

సైకిల్, గ్లాస్ విలువ పెత్తందారుకు అర్థంకాదు. సైకిల్ సామాన్యుడి చైతన్య రథం. గ్లాస్ లో సామాన్యుడు టీ తాగుతారు. జగన్ బంగారు, వెండి గ్లాస్ లో టీ తాగుతారేమో, ముఖ్యమంత్రి సభకు వెళితే చేసిన మంచి పనులు చెప్పుకుంటారు. ఈ ముఖ్యమంత్రి మాత్రం చంద్రబాబు పేరు జపం చేస్తున్నారు. గంట ప్రసంగంలో 100 సార్లు చంద్రబాబు పేరు పలికారు. దానిని బట్టి ఈయన పీకిందేమీ లేదని అర్థమవుతోంది. ఈ స్థితిలో ఫ్యాన్ రెక్కలు విరిగిపోయాయి. దీనిని చెత్తబుట్టలో పడేయటవే మంచిది. అని లోకేష్వ్యాఖ్యానించారు. చంద్రబాబు హయాంలో విశాఖను జాబ్ కేపిటల్ ఆఫ్ ఇండియాగా మారిస్తే జగన్ గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చారని, మహిళలు ఒకసారి ఆలోచించాలని, ఒక్క విశాఖలోనే కాదు మా సొంత జిల్లా చిత్తూరులో కూడా గంజాయి మాఫియా ఉందని లోకేష్ వివరించారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు గంజాయి మాఫియాను పెంచి పోషిస్తున్నారని, . రెండు నెలలు ఓపిక పడితే అలాంటి వాళ్లపై ఉక్కుపాదం మోపి, గంజాయిని శాశ్వతంగా నిర్మూలిస్తామని , సింహాద్రి అప్పన్నస్వామి కొలువైన పుణ్యభూమి విశాఖ. జగన్ పదేపదే సిద్ధం అంటున్నారని, .

### సిద్ధంగా లేమంటున్న వైసీపీ కార్యకర్తలు..

నిన్న రాప్తాడుకు వెళితే వైసీపీ నాయకులు, కార్యకర్తలేమో తాము సిద్ధంగా లేమని చెబుతున్నారని, . ఏకంగా సభ తుస్సుమందని, ప్రజలు వెళ్లిపోతున్న సమయంలో అక్కడున్న మీడియా మిత్రుడు ఫోటోలు తీస్తుంటే ఉక్రోషంతో వైసీపీ రౌడీలు దాడి చేశారని లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, మెగా డీఎస్సీ, గ్రూప్-1,2 పోస్టులు భర్తీ చేస్తామని చెప్పి మోసం చేశారు. 6500కానిస్టేబుల్ భర్తీ చేస్తామని చెప్పారు. లక్షలు ఖర్చుపెట్టి కోచింగ్ లు తీసుకుంటున్నారు. కానిస్టేబుల్ పరీక్ష కోచింగ్ కోసం 2 లక్షలు ఖర్చుపెట్టినట్లు ఓ తల్లి నాకు చెప్పిందని, . నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితిని ఈ ప్రభుత్వం తీసుకువచ్చిందని లోకేష్ ఆరోపించారు. మండుటెండలో సెల్ లో టార్చ్ లైట్ ఆన్ చేయాలని జగన్ కోరితే కార్యకర్తలు ఒకళ్ల మొహం ఒకరు చూసుకున్నారని, . జగన్ కు చిప్ దొబ్బిందా, రేచీకటి ఏమైనా ఉందా అని నవ్వుకున్నారని లోకేష్ ఎద్దేవ చేశారు.

### నవ రత్నాల పేరుతో మోసం..

నవరత్నాల పేరుతో నవ మోసాలు చేశారని. జలయజ్ఞం పేరు చెప్పి తట్టమట్టి కూడా వేయలేదని. సంపూర్ణ మద్యపాన నిషేధం చేసిన తర్వాతనే మహిళల ఓట్లు అడుగుతానని, . ఇప్పుడు బూమ్ బూమ్ దుకాణాలు పెట్టి మద్యం ఏరులై పారిస్తున్నారని, వై నాట్ 175 అంటున్నారు. నేను వై నాట్ విశాఖ స్టీల్ ప్లాంట్, వైనాట్ పోలవరం, వైనాట్ జాబ్ కేలండర్, గ్రూప్-1,2 పోస్టులు, వైనాట్ సంపూర్ణ మద్యపాన నిషేధం అంటున్నా.. వీటిపై సమాధానం చెప్పాలని లోకేష్ ప్రశ్నించారు. జనం పడుతున్న కష్టాలు చూసి బాబు-పవన్ కలిసి సూపర్ -6 హామీలు ప్రకటించారని, తొలి ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత మేం తీసుకుంటాం. ప్రతి డీఎస్సీ ఏర్పాటు చేస్తాం.

### సూపర్ సిక్స్‌తో అందరినీ ఆదుకుంటాం..

పద్ధతి ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తాం. ఉద్యోగం రాని వారికి అప్పటివరకు 3వేల నిరుద్యోగ భృతి ఇస్తాం.స్కూల్ కు వెళ్లే ప్రతి విద్యార్థికి రూ. 15వేలు ఇస్తాం, ఒక్కరుంటే రూ.15వేలు, ఇద్దరుంటే రూ.30వేలు, ముగ్గురుంటే ఏడాదికి రూ.45 వేలు మన ప్రభుత్వం ఇస్తుంది.రైతుల్ని ఆదుకునేందుకు ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.20 వేలు ఆర్థిక సాయం చేస్తాం. ప్రతి ఇంటికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఇవ్వబోతోంది మన ప్రభుత్వం. 18 నుంచి 59 ఏళ్ల వయసున్న మహిళలకు ప్రతి నెల రూ.1,500 ఇస్తాం, ఏడాదికి రూ.18వేలు, ఐదేళ్లలో రూ.90 వేలు మన ప్రభుత్వం ఇస్తుంది. ఆరో హామీ ఆర్టీసీ బస్సుల్లో తెలుగు మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం అని లోకేష్ హామీ ఇచ్చారు.

# భారత ఆహార సంస్థ అధీకృత మూలధనాన్ని 11,000 కోట్ల రూపాయల నుంచి 21,000 కోట్ల రూపాయలకు పెంచి వ్యవసాయ రంగానికి మరింత ప్రోత్సాహం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:వ్యవసాయ రంగానికి మరింత ప్రోత్సాహం అందించి, రైతు సంక్షేమం లక్ష్యంగా భారత ఆహార సంస్థ అధీకృత మూలధనాన్ని 11,000 కోట్ల రూపాయల నుంచి 21,000 కోట్ల రూపాయలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. భారత ఆహార సంస్థ అధీకృత మూలధనాన్ని ఎక్కువ చేసి రైతు సంక్షేమం పట్ల తన నిబద్ధత చాటుకున్న కేంద్ర ప్రభుత్వం భారత వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి కోసం మరో అడుగు ముందుకు వేసింది.

భారత ఆహార భద్రత రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న భారత ఆహార సంస్థ ఆహార ధాన్యాల సేకరణ కోసం కనీస మద్దతు ధర చెల్లించడం, దేశ అవసరాలకు అవసరమైన ఆహారధాన్యాలు నిల్వ చేయడం,రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలకు ఆహార ధాన్యాలు సరఫరా చేయడం, మార్కెట్లో ఆహార ధాన్యాల ధరల స్థిరీకరణ కు చర్యలు అమలు చేయడం లాంటి ముఖ్యమైన కార్యక్రమాలు అమలు చేస్తోంది.

అధీకృత మూలధనం పెరగడం వల్ల కార్యక్రమాలను మరింత పటిష్టంగా అమలు చేయడానికి భారత ఆహార సంస్థకు తగిన నిధులు అందుబాటులోకి వస్తాయి. నగదు రుణాలు, స్వల్పకాలిక రుణాలు లాంటి మార్గాల ద్వారా భారత ఆహార సంస్థ అవసరమైన నిధులు సమకూర్చుకుంటుంది. అధీకృత మూలధనం పెరగడం వల్ల భారత ఆహార సంస్థపై వడ్డీ భారం తగ్గుంతుంది. దీనివల్ల ఖర్చు తలతగ్గుతుంది. సబ్సిడీ అంశంపై సానుకూల ప్రభావం చూపిస్తుంది. అదనపు మూలధనం అందుబాటులోకి రావడంతో గిడ్డంగుల ఆధునీకరణ, రవాణా వ్యవస్థను మెరుగుపరచడం, ఆధునిక సాంకేతిక విధానాలు అమలు చేయడానికి భారత ఆహార సంస్థకు అవకాశం కలుగుతుంది. ఈ చర్యల వల్ల ఆహార ధానయాల వృధా తగ్గడమే కాకుండా వినియోగదారులకు మరింత సమర్థంగా ఆహార ధాన్యాలు వంపిణీ చేయడానికి వీలు కలుగుతుంది.

మూలధన అవసరాలు, మూలధన ఆస్తులు అభివృద్ధి చేయడానికి భారత ఆహార సంస్థకు కేంద్ర ప్రభుత్వం అవసరమైన నిధులు సమకూరుస్తోంది. సమగ్ర ఐటీ వ్యవస్థ అభివృద్ధి, ప్రస్తుతం పనిచేస్తున్న అంతర్గత వ్యవస్థలు (ఎఫ్ఏపీ,హెచ్ ఆర్ ఎం ఎస్), బాహ్య వ్యవస్థలు ( రాష్ట్రాల సేకరణ పోర్టల్ , సిడబ్ల్యుసి, ఎస్ డబ్లుసి)లాంటి అభివృద్ధి కారయ్కర్మాలు అమలు చేయడానికి భారత ఆహార సంస్థ ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ-కార్యాలయ వ్యవస్థ పని చేయడం ప్రారంభించడంతో భారత ఆహార సంస్థలో కార్యకలాపాలు కాగిత రహితంగా జరుగుతున్నాయి. భారత ఆహార సంస్థ కార్యకలాపాల్లో కీలకంగా మారిన ఐటీ వ్యవస్థ ఆధునీకరణ వల్ల ఏకగవాక్ష విధానంలో సమాచారం అందుబాటులోకి వస్తుంది. దీనివల్ల సంస్థ కార్యకలాపాలు మరింత సమర్థంగా, పటిష్టంగా అమలు చేయడానికి వీలవుతుంది.

కార్యకలాపాలను మరింత సమర్థంగా, పటిష్టంగా నిర్వహించడానికి సిమెంట్ రోడ్ల నిర్మాణం,పై కప్పుల నిర్వహణ , వెలుతురు, తూనిక యంత్రాల ఆధునీకరణ లాంటి కార్యక్రమాలు అమలు చేస్తూ ఆహార భద్రత కల్పించడానికి కృషి చేస్తోంది. క్యూసి పరిశోధన శాలలకు ఆధునిక పరికరాలు, సాఫ్ట్ వెర్ అభివృద్ధి చేయడం ద్వారా నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని భారత ఆహార సంస్థ నిర్ణయించింది. నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఆహార భద్రత కల్పించడానికి భారత ఆహార సంస్థ " అవుట్-టర్న్ రేషియో" "షెల్ఫ్ లైఫ్" " బియ్యంలో పురుగుల నివారణ" అంశాలపై అధ్యయనాలు నిర్వహించింది. డిజిటల్ పరికరాల వినియోగం వల్ల భారత ఆహార సంస్థలో మానవరహిత కార్యకలాపాలు ఎక్కువ అవుతాయి. దీనివల్ల సేకరణ వేగంగా జరుగుతుంది. అనవసర వ్యయం తగ్గడంతో సిబ్బంది వేతనాల భారం, అద్దె భారం తగ్గుతుంది. మిగులు నిధులతో అదనపు ఆస్తులు అభివృద్ధి చేయడానికి సంస్థ కృషి చేస్తుంది.

ఆహార ధాన్యాలకు కనీస మద్దతు ధర చెల్లించడంతో పాటు భారత ఆహార సంస్థ పని తీరు మరింత మెరుగువరచడానికి నిధులు సమకూరుస్తున్న కేంద్ర ప్రభుత్వం రైతులకు సాధికారత కల్పించి, భారత వ్యవసాయ రంగం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ దేశ ప్రజలకు ఆహార భద్రత కల్పించడానికి బహుముఖ వ్యూహం అమలు చేస్తోంది. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న చర్యలు వ్యవసాయ రంగానికి ఉజ్వల భవిష్యత్తు అందించి రైతులకు అనేక విధాలుగా ప్రయోజనం కలిగిస్తాయి.

ఆహార భద్రత కల్పించే అంశంలో భారత ఆహార సంస్థ పాత్ర కీలకమని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం తరచూ సమీక్షలు నిర్వహించి ఆహార ధాన్యాల నిల్వ, సెంట్రల్ పూల్, రాష్ట్రాలకు సరఫరా చేయాల్సిన ఆహార ధాన్యాలపై మార్గదర్శకాలు జారీ చేస్తోంది. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు, సూచనలు అమలు చేస్తున్న భారత ఆహార సంస్థ దేశంలో ఆహార రంగంలో సమస్యలు తలెత్తకుండా చూసేందుకు అవసరమైన చర్యలు అమలు చేస్తోంది.

# దేశంలో అత్యంత ప్రజాధరణ కలిగిన ముఖ్యమంత్రిగా నవీన్ పట్నాయక్

## - పాపులారిటీలో జనాధరణతో రెండవస్థానంలో నిలిచిన యోగీ ఆదిత్యనాథ్

న్యూఢిల్లీ ఫిబ్రవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: దేశంలో అత్యంత ప్రజాధరణ కలిగిన ముఖ్యమంత్రిగా ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ నిలిచారు. అయోధ్యలో బాల రాముని ఆలయ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ రెండో స్థానానికే పరిమితమయ్యారు. దేశంలో అత్యంత ప్రజాదరణ కలిగిన, ఆమోదయోగ్యమైన ముఖ్యమంత్రుల జాబితాను ఓ ఆంగ్ల పత్రిక రూపొందించింది. ఇందులో ఒడిశాను 20 ఏండ్లకుపైగా పరిపాలిస్తున్న 77 ఏండ్ల నవీన్ పట్నాయక్ 52.7 శాతంతో అగ్రస్థానంలో నిలిచారు. ఆయన 2000, మార్చి నెలలో సీఎంగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి నిరాటంకంగా ఆ పదవిలో కొనసాగుతున్నారు.ఇక.. పాపులారిటీలో 51.3 శాతంతో పట్నాయక్ కంటే 1 శాతం తక్కువ జనాధరణతో యూపీ సీఎం యోగీ నిలిచారు. 2017, మార్చిలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆదిత్యనాథ్.. ఉత్తరప్రదేశ్‌లో అత్యధిక కాలం సీఎంగా కొనసాగుతున్న వ్యక్తిగా రికార్డుల్లో నిలిచారు. 48.6 శాతం ప్రజాదరణతో అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ మూడో స్థానంలో ఉన్నారు. ఆయన 2021లో బాధ్యతలు చేపట్టారు.42.6 శాతంతో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ నాలుగో స్థానంలో నిలవగా.. త్రిపుర సీఎం మాణిక్ సాహాకు 41.4 శాతం ప్రజాదరణతో ఐదో స్థానం దక్కింది. గుజరాత్ 17వ ముఖ్యమంత్రిగా 2021, సెప్టెంబర్‌లో భూపేంద్ర ప్రమాణ స్వీకారం చేయగా, 2016లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరిన సాహా.. 2022లో త్రిపుర సీఎం పదవిని దక్కించుకున్నారు.

# బ్యాడ్మింటన్ ఆసియా టీమ్ చాంపియన్‌షిప్స్‌లో సృష్టించిన భారత మహిళా షట్లర్లు చరిత్ర



న్యూ డిల్లీ ఫిబ్రవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );బ్యాడ్మింటన్ ఆసియా టీమ్ చాంపియన్‌షిప్స్ లో భారత మహిళా షట్లర్లు చరిత్ర సృష్టించారు. మలేషియాలో జరుగుతున్నఈ టోర్నీలో దేశానికి తొలి పసిడి పతకం అందించారు. ఈ టోర్నీ చరిత్రలో ఫైనల్ చేరిన మొదటిసారే భారత బృందం స్వర్ణ పతకం కొల్లగొట్టడం విశేషం.ఆదివారం థాయ్‌లాండ్‌తో జరిగిన ఫైనల్లో 3-2తో గెలుపొందింది. 17 ఏండ్ల అన్మోల్ ఖార్బ్ సంచలన ఆటతో పోర్న్‌పిచా చోయకీవాంగ్‌ను చిత్తు చేసి భారత్‌కు చారిత్రాత్మక పతకాన్ని అందించింది.లీగ్ దశలోనే చైనా గోడను బద్దలు కొట్టిన భారత షట్లర్లు క్వార్టర్ ఫైనల్లో హాంకాంగ్ ను చిత్తు చేశారు.

# కత్తిపూడి హైవేపై ఆర్టీసీ బస్సు బోల్తా..

కాకినాడ, ఫిబ్రవరి 19: కాకినాడ జిల్లాలో రోడ్డు ప్రభుత్వం చోటు చేసుకుంది. టీఎస్ ఆర్టీసీకి చెందిన బస్సు విశాఖపట్నం నుంచి భద్రాచలం వెళ్తుండగా కత్తిపూడి హైవేపై బోల్తా పడింది. డ్రైవర్ భాస్కరరావుకు బీపీ డౌన్ కావడంతో బస్సుపై ఆయన నియంత్రణ కోల్పోయారు. దీంతో బస్సు అదుపుతప్పింది. రోడ్డు పక్కనున్న కరెంట్ పోల్ ను ఢీకొని పల్టీ కొట్టింది.

ప్రమాద సమయంలో బస్సులో 21 మంది ప్రయాణికులున్నారు. ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. విషయం తెలుసుకున్న అన్నవరం ఎస్సై కిశోర్ అక్కడకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. క్షతగాత్రులను, డ్రైవర్ ను చికిత్స కోసం హాస్పటల్ కు తరలించారు.

# హైదరాబాద్ అభివృద్ధిపై కొందరికి కొన్ని అపోహలు ఉన్నాయి

-పరిపాలనపై తనకు కొంత సమయం కావాలి..
-ఎవరూ ప్యానిక్ అవ్వాల్సిన అవసరం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
-అగ్నిమాపక శాఖ కేంద్ర కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్




హైదరాబాద్ ఫిబ్రవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: మాజీ ముఖ్యమంత్రులు చంద్రబాబు, వైఎస్ఆర్, కేసీఆర్ హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అభివృద్ధి విషయంలో వారి నిర్ణయాలను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధిపై కొందరికి కొన్ని అపోహలు ఉన్నాయని, వాటి గురించి చర్చించుకుంటే ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. పరిపాలనపై తనకు కొంత సమయం కావాలని, ఎవరూ ప్యానిక్ అవ్వాల్సిన అవసరం లేదన్నారు. హైదరాబాద్ నానక్‌రామ్‌గూడలో నిర్మించిన అగ్నిమాపక శాఖ కేంద్ర కార్యాలయం, కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అగ్నిమాపక శాఖ కేవలం అగ్ని ప్రమాదాల నివారణకే కాదన్నారు. ఎన్నో విపత్కర పరిస్థితుల్లో వారి సేవలు అమూల్యమని కితాబిచ్చారు. అగ్నిప్రమాదాల్లో ప్రాణాలకు తెగించి ప్రజలను కాపాడారని చెప్పారు. అగ్నిమాపక శాఖకు మంచి భవనం లేకపోవడం సరికాదని తెలిపారు. శాంతి భద్రతలు బాగుంటేనే నగరం అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు. నగర శివారు ప్రాంతాలకు త్వరలోనే రీజినల్ రింగ్ రోడ్డు వస్తుందని చెప్పారు. రింగు రోడ్డు చుట్టూ మెట్రో రైలు సదుపాయం కూడా కల్పిస్తామన్నారు. హైదరాబాద్‌తోపాటు మొత్తం తెలంగాణ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. అర్బన్, సెమీ అర్బన్, రూరల్ మూడు భాగాలుగా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామన్నారు.

ఫార్మా సిటీ కట్టడం లేదని కొందరు ఆరోపిస్తున్నారని, అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు పక్కన ఫార్మా పరిశ్రమలు సరికాదని వెల్లడించారు. ఒకే చోట కాకుండా 10 నుంచి 15 ప్రాంతాల్లో ఫార్మా విలేజ్‌లు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఒకే చోట 25 వేల ఎకరాల్లో ఫార్మా సిటీ ఉంటే నగరం కలుషితం అవుతుందని చెప్పారు. అవగాహన లేకుండా నిర్ణయాలు తీసుకుంటే మేడిగడ్డ వలే అవుతుందన్నారు. రాజకీయంగా తనకు అవగాహన ఉందని వెల్లడించారు. త్వరలో నిర్మాణ సంస్థలతో చర్చిస్తామని తెలిపారు. తమను తాము అపర మేధావుల్లా భావించడం లేదని చెప్పారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తే తామూ శివబాలకృష్ణలా జైల్లో కూర్చోవాల్సి ఉంటుందని వెల్లడించారు. తాను అప్పుడప్పుడు కనిపించే సీఎంను కాదని, రెగ్యులర్‌గా కనిపిస్తానని చెప్పారు.

# ప్రభుత్వ ఇ- మార్కెట్ ప్లేస్ (జిఇఎం)పై రూ. 1లక్షల కోట్ల మైలురాయిని దాటిన రక్షణ మంత్రిత్వ సేకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:2016లో ప్రారంభించినప్పటి నుంచీ ప్రభుత్వ ఇ-మార్కెట్ ప్లేస్ ద్వారాసేకరణలో రూ. 1 లక్ష కోట్ల స్థూల వాణిజ్య విలువ (జిఎంవి) దాటిన ఏకైక మంత్రిత్వ శాఖగా రక్షణ మంత్రిత్వ శాఖ (ఎంఒడి) అవతరించి ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 13.2.2024 నాటికి జిఇఎంపై దాదాపు ఎంఒడి రూ. 46,000 కోట్ల విలువైన ఆర్డర్లను ఇచ్చింది. ఆర్థిక సంవత్సరం 2022-23లో రక్షణ మంత్రిత్వ శాఖ చేసిన ఆర్డర్ల విలువ రూ. 28,732.90 కోట్లు కాగా, ఆర్థిక సంవత్సరం 2021-22లో అది రూ. 15,091 కోట్లుగా ఉంది. గత సంవత్సరం నుంచి అరవై శాతం గణనీయ పెరుగుదల అన్నది రక్షణ మంత్రిత్వ శాఖ సేకరణ కార్యకలాపాల చేపట్టడానికి జిఇఎం వేదికను ఉపయోగించు కునేందుకు చేస్తున్న నిరంతర కృషి, నిబద్ధతకు తార్కాణంగా నిలుస్తుంది.

దేశవ్యాప్తంగా 19,800 మందికి పైగా రక్షణ కొనుగోలుదారులు జిఇఎంపై 5.47 లక్షల కోట్లకు పైగా ఆర్డర్లు చేశారు. ఇందులో దాదాపు 50% ఆర్డర్లను సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు (ఎంఎస్ఇలు) కేటాయించడం జరిగింది. ఇది ప్రభుత్వ సేకరణ మార్కెట్లో సామాజిక చేరికను పెంచడం, ఆత్మనిర్భరత దిశగా భారతదేశ ఆర్థిక వృద్ధిని పెంచడం వంటి ప్రధాన విలువలకు అనుగుణంగా ఉంది.

ప్రధాన మంత్రి ద్వారా భారతదేశంలో పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ కోసం ఉద్దేశించిన ఆన్‌లైన్ వేదిక జిఇఎం. ఈ చొరవను ఆగస్టు 9, 2016లో వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ కొనుగోలుదారులు, అమ్మకందారులున్యాయంగా, పోటీపద్ధతిలో సేకరణ కార్యకలాపాలను కొనసాగించేందుకు సమ్మిళిత, సమర్థవంతమైన పారదర్శక వేదికగా సృష్టించింది.

ఈ మైలు రాయి రక్షణ మంత్రిత్వ శాఖ, సాయుధ దళాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, రక్షణ పరిశ్రమ, పరిశోధనా సంస్థల సమన్వయపూరిత కృషిని ప్రతిబింబిస్తుంది. ఇది జిఇఎం వేదిక విజయాన్ని జరుపుకోవడమే కాక జాతీయ రక్షణ సామర్థ్యాలను పెంపొందించడానికి, భారతదేశ సంపన్నమైన భవిష్యత్తును సాధించడానికి రక్షణ మంత్రిత్వ శాఖ అంకితభావాన్ని పునరుద్ఘాటిస్తుంది.

# డీఎఫ్ఎస్ కార్యదర్శి అధ్యక్షత న్యూఢిల్లీలో "డెట్ రికవరీ అప్పిలేట్ ట్రిబ్యునల్స్ (డ్రాట్స్) & ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ఆఫ్ డెట్ రికవరీ ఆఫ్ ట్రిబ్యునల్స్ అధిపతుల సదస్సు




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:కేంద్ర ఆర్థిక సేవల విభాగం (డీఎఫ్ఎస్) ఆధ్వర్యంలో, "డెట్ రికవరీ అప్పిలేట్ ట్రిబ్యునల్స్ (డ్రాట్స్) ఉ ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ఆఫ్ డెట్ రికవరీ ఆఫ్ ట్రిబ్యునల్స్ (డీఆర్‌టీఎస్)" సదస్సు ఈ రోజు న్యూఢిల్లీలో జరిగింది. కేంద్ర ఆర్థిక సేవల విభాగం కార్యదర్శి శ్రీ వివేక్ జోషి ఈ సదస్సుకు అధ్యక్షత వహించారు.

ప్రభుత్వ ఉ ప్రైవేట్ రంగ బ్యాంకుల సీనియర్ అధికార్లు, ఇండియన్ బ్యాంక్ అసోసియేషన్ (ఐబీఏ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఆర్థిక మంత్రిత్వ శాఖ సీనియర్ అధికార్లు, ఇన్‌సాల్వెన్సీ ఉ బ్యాంక్‌రప్టీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఐబీబీఐ) సీనియర్ అధికార్లు ఈ సదస్సుకు హాజరయ్యారు.

రుణాల త్వరితగతి వసూళ్లలో డీఆర్‌టీల సామర్థ్యాన్ని పెంచేందుకు ఈ సదస్సులో విస్తృతంగా చర్చలు జరిగాయి. వివిధ కేసుల్లో వివిధ దశల్లో జరుగుతున్న జాప్యాన్ని నివారించడానికి డీఆర్‌టీలు ఉ డ్రాట్‌లు గట్టిగా పర్యవేక్షించడం, సాధ్యమైనన్ని చర్యలు తీసుకోవడం.

సమర్థవంతమైన వసూళ్ల కోసం 'డెట్ రికవరీ ట్రిబ్యునల్' నిబంధనలు, ఎన్ఏఆర్ఎఫ్ఏఈఎన్ఐ చట్టం, ఆర్‌డీబీ చట్టంలో మార్పులు ఉ సవరణలకు సంబంధించిన సూచనలపై చర్చ. నియమిత న్యాయవాదుల పనితీరుపై బ్యాంకులు కాలానుగుణ సమీక్షలను నిర్వహించడం ఉ వారి పనితీరు ఆధారంగా కేసుల కేటాయింపును హేతుబద్ధం చేయడం.

ఎన్ ఏ ఆర్ ఎ ఫ్ ఏ ఈ ఎ న్ ఐ చట్టం-2002, ఆర్‌డీబీ చట్టం-1993 ఉ ఐబీసీ-2016 నిబంధనల ప్రకారం బ్యాంకులు ఉ ఆర్థిక సంస్థల ఆస్తుల నమోదు ఉ వేలం కోసం ఇ-వేలం వేదికను ప్రభావవంతంగా మార్చడం.

డీఆర్‌టీలు ఉ డ్రాట్‌ల వద్ద ఇప్పటికే రాజీ కుదిరిన కేసులను పునఃసమీక్షించడానికి బ్యాంకులు ఉ ఆర్థిక సంస్థలు ప్రయత్నించడం.

న్యాయ సంస్థల వద్ద సంబంధిత కేసుల విచారణలన్నింటికీ తమ అధికార్లు హాజరయ్యేలా బ్యాంకులు చూసుకోవడం.

# జైన ముని ఆచార్యశ్రీ 108 విద్యాసాగర్ జీ మహారాజ్ సమాధి స్థితి ని పొందడం పట్ల తీవ్ర దుఃఖాన్ని వ్యక్తం చేసిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:జైన ముని ఆచార్య శ్రీ 108 విద్యాసాగర్ జీ మహారాజ్ సమాధి స్థితి ని పొందినందుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రగాఢ దుఃఖాన్ని వ్యక్తం చేశారు.

ఆచార్య శ్రీ 108 విద్యాసాగర్ జీ మహారాజ్ యొక్క నిష్క్రమణ దేశానికి తీరని నష్టం అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు.

ప్రజల లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని తీసుకు రావడం కోసం ఆచార్య గారు ఒడిగట్టిన బహుమూల్యమైన ప్రయాసల ను ఎప్పటికీ స్మరించుకోవడం జరుగుతుంది అని ప్రధాన మంత్రి అన్నారు. వారు జీవన పర్యంతం పేదరికాన్ని నిర్మూలించడం తో పాటుగా సమాజం లో విద్య వ్యాప్తి కి మరియు ఆరోగ్యం పట్ల శ్రద్ధ ను పెంపొందింప చేయడం లో నిమగ్నం అయ్యారు అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు.

క్రిందటి సంవత్సరం లో ఛత్తీస్‌గఢ్ లోని చంద్రగిరి జైన మందిరం లో ఆచార్య శ్రీ 108 విద్యాసాగర్ జీ మహారాజ్ తో తాను జరిపిన సమావేశాన్ని కూడా ప్రధాన మంత్రి గుర్తు కు తెచ్చుకొని ఆ సమావేశం తనకు మరపురానిది గా ఉండిపోతుంది అన్నారు.

ఆచార్య శ్రీ 108 విద్యాసాగర్ జీ మహారాజ్ గారు పరంబ్రహ్మ లో లీనం కావడం దేశాని కి ఒక భర్తీ చేయలేనటువంటి నష్టాన్ని మిగిల్చింది. ప్రజల లో ఆధ్యాత్మిక జాగృతి ని తీసుకు రావడం కోసం ఆయన ఒడిగట్టినటువంటి బహుమూల్యమైన ప్రయాసల ను సదా స్మరించుకోవడం జరుగుతుంది. వారు జీవన పర్యంతం పేదరిక నిర్మూలన తో పాటు సమాజం లో ఆరోగ్యం మరియు విద్య లను ప్రోత్సహించడం లో నిమగ్నం అయ్యారు. వారి యొక్క ఆశీస్సు లు నిరంతరం లభిస్తూ ఉండడం అనేది నేను చేసుకొన్న అదృష్టం. క్రిందటి సంవత్సరం లో ఛత్తీస్‌గఢ్ లోని చంద్రగిరి జైన మందిరం లో వారితో జరిపిన భేటీ ని నేను ఎన్నటికీ మరచిపోలేను. ఆ సందర్భం లో ఆచార్య జీ వద్ద నుండి నాకు బోలెడంత స్నేహం మరియు దీవెన లు లభించాయి. సమాజాని కి ఆయన అందించిన సాటి లేనటువంటి తోడ్పాటు దేశం లో ప్రతి ఒక్క తరాని కి ప్రేరణ ను అందిస్తూనే ఉంటుంది." అని పేర్కొన్నారు.

"ఆచార్య శ్రీ 108 విద్యాసాగర్ జీ మహారాజ్ గారి అసంఖ్య భక్త జనుల కు కలిగిన శోకం లో నేను కూడా పాలుపంచుకొంటున్నాను; మరి, ఆచార్య గారి ఆత్మశాంతి కోసం నేను సైతం ప్రార్థిస్తున్నాను. సమాజాని కి ఆచార్య గారు అందించిన అమూల్యమైనటువంటి తోడ్పాటు ను, విశేషించి ప్రజల లో ఆధ్యాత్మిక జాగృతి ని తీసుకు వచ్చే దిశ లో ఆయన చేసిన ప్రయాస లు, పేదరికం నిర్మూలన, ఆరోగ్య సంరక్షణ, విద్య వ్యాప్తి ల కోసం అనేక విధాలు గా ఆయన పాటుపడినందువల్ల ఆయన ను రాబోయే తరాలు సదా స్మరించుకొంటాయి."

"ఆయన ఆశీర్వాదాలు నాకు నిరంతరం లభిస్తూ ఉండడం నాకు దక్కినటువంటి సౌభాగ్యం. క్రిందటి సంవత్సరం లో ఛత్తీస్‌గఢ్ లోని డోంగ్‌రగఢ్ లో చంద్రగిరి జైన మందిరాన్ని సందర్శించడాన్ని నేను ఎన్నటికీ మరువలేను. ఆ వేళ లో, ఆచార్య శ్రీ 108 విద్యాసాగర్ జీ మహారాజ్ గారి సన్నిధి లో నేను కొంత సేపు ఉన్నాను, ఆయన ఆశీస్సుల ను కూడా అందుకొన్నాను." అని పేర్కొన్నారు.

# ఇన్యాస్ 9వ వార్షిక సాధారణ సభ్య సమావేశం



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:'ఇండియన్ నేషనల్ యంగ్ అకాడమీ ఆఫ్ సైన్స్' (ఇన్యాస్) 9వ వార్షిక సాధారణ సభ్య సమావేశం న్యూఢిల్లీలో నిన్న జరిగింది. 'సీఎస్ఐఆర్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ కమ్యూనికేషన్ ఉ పాలసీ రీసెర్చ్' (సీఎస్ఐఆర్-ఎన్ఐఎస్‌పీఆర్‌సీ) డైరెక్టర్ ప్రొఫెసర్ రంజనా అగర్వాల్ ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరయ్యారు, సీఎస్ఐఆర్-ఎన్ఐఎస్‌పీఆర్‌సీ ముఖ్య లక్ష్యాలు ఉ కార్యక్రమాల గురించి వివరించారు. సమాజంలో శాస్త్రీయ స్వభావాన్ని పెంచడానికి శాస్త్రీయ సమాచార నైపుణ్యం ఎంత కీలకమో ఆమె స్పష్టం చేశారు. ఇన్యాస్ వార్షిక న్యూస్‌లెటర్‌ను కూడా ఆమె ఆవిష్కరించారు.

యువ శాస్త్రవేత్తల్లో శాస్త్రీయ విద్య, సమాచార పంపిణీని ప్రోత్సహించే ఉద్దేశంతో, ఇన్యాస్‌ను 2014లో స్థాపించారు. దేశంలో గుర్తింపు పొందిన ఏకైక యువ శాస్త్రవేత్తల విద్యాసంస్థ ఇది. ఐదేళ్ల తొలి దశను విజయవంతంగా పూర్తి చేసుకున్న ఇన్యాస్, 2020 నుంచి కొత్త దశలోకి అడుగు పెట్టింది.

కేంద్ర శాస్త్ర ఉ సాంకేతికత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని 'కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ ఉ ఇండస్ట్రియల్ రీసెర్చ్'కు (సీఎస్ఐఆర్) చెందిన కీలక ప్రయోగశాలల్లో "సీఎస్ఐఆర్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ కమ్యూనికేషన్ ఉ పాలసీ రీసెర్చ్" ఒకటి. శాస్త్రీయ సమాచార నైపుణ్యం, ఎస్‌టీఐ ఆధారిత విధాన పరిశోధన, అధ్యయనాలు దీని ప్రత్యేకత. శాస్త్ర, సాంకేతికతలపై వివిధ పత్రికలు, పుస్తకాలు, మ్యాగజైన్‌లు, న్యూస్‌లెటర్లు, నివేదికల ను ప్రచురిస్తుంది. మరింత సమాచా రం కోసం https://niscpr.res.in/ లింక్‌లో చూడండి లేదా ఎక్స్‌లో @CSIR_NIScPR Facebook: CSIR NISCPR-OFFICIAL PAGE Insta gram: csr_niscpr ను అనుసరి ంచండి.

# విద్యాసాగర్ మహారాజ్ మృతి దేశానికి , సమాజానికి పూడ్చలేని లోటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:జైన మహాముని పరమ పూజ్య ఆచార్య శ్రీ విద్యాసాగర్ జీ మహారాజ్(108) మృతి పట్ల కేంద్ర హోం శాఖ మరియు సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా సంతాపం వ్యక్తం చేశారు. ఇది దేశానికి మరియు సమాజానికి పూడ్చలేని లోటు అని అన్నారు. అంతేకాకుండా వ్యక్తిగతంగా తనకు తీరని లోటు అని కేంద్ర హోం శాఖ మరియు సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా పేర్కొన్నారు.

పరమ పూజ్య ఆచార్య శ్రీ విద్యాసాగర్ జీ మహారాజ్(108) వంటి గొప్ప వ్యక్తి మరణం దేశానికి మరియు సమాజానికి పూడ్చలేని లోటని, పరమపూజ్య ఆచార్య శ్రీ విద్యాసాగర్ జీ మహారాజ్(108) తన చివరి శ్వాస వరకు మానవాళి సంక్షేమానికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారని మంత్రి అమిత్ షా సమాజిక మాధ్యమం చీలో చేసిన ఓ సందేశం లో పేర్కొన్నారు. పరమపూజ్య ఆచార్య శ్రీ విద్యాసాగర్ జీ మహారాజ్(108) జ్ఞాని సాంగత్యం, ఆప్యాయత, ఆశీస్సులు తనకు లభించడం తన అదృష్టంగా భావిస్తున్నానని కేంద్ర హోంమంత్రి అన్నారు.

నిజమైన మానవాళి భక్తుడైన ఆచార్య విద్యాసాగర్ జీ మహారాజ్ మృతి తనకు వ్యక్తిగతంగా తీరని లోటని అన్నారు.

ఆచార్య విద్యాసాగర్ జీ మహారాజ్ విశ్వం మరియు ప్రతి వ్యక్తి సంక్షేమం కోసం తన సంకల్పానికి నిస్వార్థంగా కట్టుబడి ఉన్నారని అమిత్ షా తెలిపారు. ఆచార్య శ్రీ విద్యాసాగర్ జీ మహారాజ్.. యోగి, ఆలోచనాపరుడు, తత్వవేత్త మరియు సామాజిక కార్యకర్తగా సమాజానికి మార్గనిర్దేశం చేశారని, ఆయన చూడ్డానికి అతి సామాన్యంగా , ఎటువంటి ఆర్భాటాలు లేకుండా సౌమ్యంగా ఉండేవారని, కానీ అంతర్గతంగా ఆయనలో గొప్ప అన్వేషకుడు ఉన్నాడని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు.

విద్య, ఆరోగ్యం, పేదల సంక్షేమం వంటి కార్యక్రమాల ద్వారా ఆచార్య విద్యాసాగర్ జీ మహారాజ్ మానవాళికి మరియు సాంస్కృతిక అవగాహనకు ఏకకాలంలో ఎలా సేవ చేయవచ్చో చూపించారని శ్రీ అమిత్ షా అన్నారు. ఆచార్య విద్యాసాగర్ జీ మహారాజ్ జీవితం ధృవ నక్షత్రం లాంటిదని, యుగాలకు, భవిష్యత్తు తరాలకు మార్గాన్ని చూపుతూనే ఉంటుందన్నారు. ఆచార్య విద్యాసాగర్ జీ మహారాజ్ అనుచరులందరికీ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు కేంద్ర హోం, సహకార మంత్రి అమిత్ షా పేర్కొన్నారు.

# నిరుద్యోగులకు అండగా టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్

ఏలూరు ఫిబ్రవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);స్వయం ఉపాది తో తమ ఆర్థిక స్థితిని మెరుగు పరచుకోడానికిగాను టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో అందరూ బాగుండాలి మనం ఉండాలి అన్న నానుడితో డిగ్రీ చదువుతున్న ఇద్దరు విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించారు. ధన్వంతరి ఆయుర్వేదం సహకారం తో ఏలూరు లో ఆరోగ్య టీ కేంద్రాలు ఏలూరు లో ప్రారంబించారు. వీటిని ఏలూరుకు చెందిన డా. దార ప్రారంబించారు. ఉపాధి తో పాటు అందిరికీ ఆరోగ్యాన్ని రక్షించే ధన్వంతరి టీ అందించే ఈ కార్యకరమానికి ముందుకు వచ్చిన విద్యారతులు సాయి ప్రేమ, ప్రిత్విమని లను టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్ చర్మెన్ కాకుమాను జ్యోతి అభినందించారు. ఈ కార్యక్రమం లో సిఐ మురళి కృష్ణ,మోర నాగేశ్వరరావు ,డిజీపీ ఆఫీస్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాకుమాను జ్యోతి మాట్లాడుతూ స్వయం ఉపాది పొందగోరుకునే వారికి తమ ట్రస్ట్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటు ఆర్థిక సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. వివరాలకు 7093558833,9396692883 ఫోన్ నంబర్స్ ను సంప్రదించాలని కోరారు.

# త్వరలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు

- భద్రాద్రి శ్రీరాముడి సన్నిధిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన

బద్రాచలం ఫిబ్రవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి 6 గ్యారెంటీలు ఏ విధంగా తోడ్పడ్డాయో ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. అందుకే ప్రభుత్వం ఏర్పాటు చేయగానే.. ఆరు గ్యారెంటీలతో పాటు ఇతర హామీలను సైతం అమలు చేయడానికి రేవంత్ సర్కార్ సాయశక్తులా ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే పలు కీలక హామీలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తాజాగా సంచలన ప్రకటన చేసింది. భద్రాద్రి శ్రీరాముడి సన్నిధిలో ఆర్థిక మంత్రి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. ఈ ప్రకటన తెలంగాణ మహిళలకు సంబంధించినదే కావడం విశేషం. త్వరలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని భట్టి కీలక ప్రకటన చేశారు. కాంగ్రెస్ పాలనలో మహిళలను మహాలక్ష్మిలాగా చూసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి చెప్పుకొచ్చారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామన్న మరోసారి ఆయన గుర్తు చేశారు. జీతాలు సకాలంలో అందని ఆశా వర్కర్లు. అంగన్‌వాడీ సిబ్బంది జీతాలకు ఇబ్బంది లేకుండా చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాలతో ఇందిరమ్మ రాజ్యం పాలన సాగుతోందన్నారు. కాగా.. మహిళలకు ఇది నిజంగానే అదిరిపోయే శుభవార్తే అని చెప్పుకోవచ్చు. భద్రాద్రి రాముని సన్నిధిలో భట్టీ చేసిన ఈ కీలక ప్రకటనతో తెలంగాణ మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా మహిళా సంఘాల నేతలు.. కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నారు.

# విజయ సంకల్ప యాత్ర వాల్ పోస్టర్ విడుదల చేసిన డీకే అరుణ




ఆదిలాబాద్, ఫిబ్రవరి 19:భారతీయ జనతా పార్టీ విజయ సంకల్ప యాత్ర పేరుతో ఈ నెల 20 నుండి బస్సు యాత్ర వాల్ పోస్టర్లను ఇవాళ సాయంత్రం నారాయణ పేట జిల్లా మక్తల్ పట్టణంలోని రోడ్డు బవనాల శాఖ అతిథిగృహంలో మాజీ మంత్రి బిజెపి జాతీయ ఉపాధ్యక్షులు డికె.అరుణ విడుదల చేశారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ ప్రజలంతా ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని మరోసారి కోరుకుంటున్నారని అన్నారు. అందులో భాగంగా పదేళ్లలో బిజెపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడం రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రజల నుండి సూచనలు తీసుకోవడం ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం అన్నారు.

ఈనెల 20న మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణ మండల కేంద్రం నుండి విజయ సంకల్ప యాత్ర ప్రారంభమవుతుందన్నారు. ఈ యాత్ర కు కేంద్రమంత్రి పురుషోత్తం రూపాల ,రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని యాత్రను ప్రారంభిస్తారని అన్నారు .మక్తల్ ,ఊట్కూర్ మీదుగా నారాయణపేట వరకు చేరుకుంటుందన్నారు. మూడున్నర రోజులపాటు పాలమూరు పార్లమెంట్ పరిధిలో యాత్ర కొనసాగుతుందని ఆమె తెలిపారు.

రాష్ట్రంలో ఐదు ప్రాంతాల నుండి విజయ సంకల్ప యాత్రలో ప్రారంభమవుతుందని డికె.అరుణ తెలిపారు. ఈ యాత్రలో పార్టీ శ్రేణులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని డికే అరుణ విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య ,డోకూర్ పవన్ కుమార్,తిరుపతి రెడ్డి, కర్ని స్వామి ,దేవరింటి నరసింహారెడ్డి, జి. బలరాం రెడ్డి, మేర్వ రాజు,డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మేడారం మహాజాతరకు జాతరకు 6వేల బస్సులు

-ఆర్టీసీ ఎండీ సజ్జనార్

వరంగల్ ఫిబ్రవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: మేడారం మహాజాతరకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా మేడారం మహాజాతరపై ఆర్టీసీ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారుల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏబీఎన్‌తో సజ్జనార్ మాట్లాడుతూ... జాతరకు 6వేల బస్సులను సిద్ధం చేసినట్లు తెలిపారు. 15వేల మంది సిబ్బంది జాతర విధుల్లో ఉంటారని చెప్పారు. తెలంగాణలోని 51 పాయింట్ల నుంచి బస్సులు నడిపిస్తున్నట్లు వివరించారు. జాతర బస్సుల్లో కోళ్లు, మేకలకు అనుమతి లేదన్నారు. ఈ సారి జాతరకు రెండువేల బస్సులను అదనంగా నడుపుతున్నట్లు చెప్పారు. జాతర బస్సులకు నార్మల్ ఛార్జీలే తీసుకుంటామని సజ్జనార్ పేర్కొన్నారు.

# నెగ్గిన జవహర్ నగర్ అవిశ్వాసం.. ఊడిన బీఆర్ఎస్ మేయర్ కావ్య పదవి



హైదరాబాద్, ఫిబ్రవరి 19: మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య (బి.ఆర్.ఎస్) పై, బీఆర్ఎస్ అసంతృప్త కార్పొరేటర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. అవిశ్వాస తీర్మానం ప్రవేశానికి సంబంధించి జవహర్ నగర్ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ప్రిసైడింగ్ ఆఫీసర్ ఉపేందర్ రెడ్డి (డి.ఆర్.వో) అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 20మంది కార్పొరేటర్లు హాజరయ్యారని, హాజరైన 20మంది అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా మద్దతు ప్రకటించారని, ఎవరు కూడా వ్యతిరేకించలేదని సమావేశం అనంతరం ప్రిసైడింగ్ ఆఫీసర్ ఉపేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ వెల్లడించారు. ఇదే అంశాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కు కూడా నివేదిస్తామని, తదుపరి చేపట్టాల్సిన చర్యలను కూడా కలెక్టర్ ఆదేశాల మేరకే నిర్వహిస్తామని ప్రకటించారు.

కాగా.. అసమ్మతి కార్పొరేటర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో మేకల కావ్య (బి.ఆర్.ఎస్) జవహర్ నగర్ మేయర్ పదవిని కోల్పోయింది. అవిశ్వాసం ప్రవేశపెట్టే సమయంలో కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకున్న మేయర్ మేకల కావ్య సమావేశానికి హాజరుకాకుండానే, కార్యాలయం ఇన్వర్డ్ లో ఏవో పేపర్లు సబ్మిట్ చేసి, వెంటనే బయటికి వెళ్లిపోయారు. అటుతర్వాత కార్పొరేషన్ కార్యాలయం నుంచి బయటికి వచ్చిన అసమ్మతి కార్పొరేటర్లు 19మంది నేరుగా తాము వచ్చిన బస్సులోనే కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో కలిసి తిరిగి క్యాంపునకు తరలివెళ్లారు. దీంతో గత నెల రోజులుగా ఎంతో ఉత్కంఠతతో ఎదురుచూస్తున్న జవహర్ నగర్ కార్పొరేషన్ అవిశ్వాస తీర్మానం కథ సుఖాంతమైంది.

# బూతులు మాట్లాడే వారికి బుద్ధి చెప్పాలి - వెంకయ్యనాయుడు




విశాఖపట్నం, ఫిబ్రవరి 19: బూతులు మాట్లాడే రాజకీయ నాయకులకు పోలింగ్ బూత్ లో బుద్ధి చెప్పండని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు యువతకు పిలుపు ఇచ్చారు. ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ గోల్డెన్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీ, పార్లమెంట్ లలో కొంతమంది అపహాస్య పనులు చేస్తున్నారని, ఆ చర్యలను చూడకుండా ప్రశాంతంగా ఉండాలని వెంకయ్య నాయుడు హితవు పలికారు. రాజకీయ నాయకులు స్థాయి మరచి చౌకబారు మాటలు మాట్లాడకూడదని, ఈ మధ్య కాలం లో రాజకీయ నాయకులు బూతులు మాట్లాడుతున్నారని, ఇలాంటివారికి పోలింగ్ బూత్ లో సమాధానం చెప్పాలని విద్యార్థులకు సూచించారు.

చదువు ఎంత ముఖ్యమో సంస్కారం కూడా అంతే ముఖ్యమని ..మాతృభాషను ఎవరూ మర్చిపోకూడదని –మాతృభాష కళ్ళు లాంటిదని, పరాయి భాష కళ్లద్దాల్లాంటిదని వెంకయ్య నాయుడు అభివర్ణించారు. విలువలతో కూడిన విద్య ఉంటే, విలువలు కలిగిన పౌరుడిగా తయారవుతారని, నేడు విలువలతో కూడిన విద్య తగ్గుతోందని..ఇది మంచిది కాదని, .విలువలతో కూడిన విద్య ను అందించడానికి అందరూ కృషి చేయాలని ఆయన ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. .దేశంలోని మేధాశక్తి కారణంగానే ప్రపంచం యావత్తు భారతదేశం వైపు చూస్తోందని, భగవంతుడు ఏం కావాలంటే మళ్ళీ విద్యార్థి దశకు తీసుకువెళ్లాలని కోరుకుంటానని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు.

# సీనియర్ నేతగా ఉండి చిల్లర రాజకీయాలు చేయడం సరైంది కాదు

## -వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డిపై పోటీకి తాను సిద్ధం

## -ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన సవాలు

హైదరాబాద్ ఫిబ్రవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డికి బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన సవాలు విసిరారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డిపై పోటీకి తాను సిద్ధమని అన్నారు. రాజకీయంగా తనను ఎదుర్కొలేకనే జీవన్ రెడ్డి సోదరుడు తనపై కరపత్రాలు పంపిణీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. “జీవన్ రెడ్డి నాకు తండ్రి సమానుడు. ఆయన ఎదురుపడిన ప్రతిసారి వంగి ఆశీర్వాదం తీసుకుంటాను. సీనియర్ నేతగా ఉండి చిల్లర రాజకీయాలు చేయడం సరైంది కాదు. జగిత్యాలలో బీజేపీ బలపడుతుండడాన్ని జీవన్ రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారు. 2014 నుంచి ఇదే తనకు చివరి ఎన్నికలని జీవన్ రెడ్డి చెబుతున్నారు. జీవన్ రెడ్డితో రాజకీయంగా కొట్లాడటానికి నేను సిద్ధం'' అని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో తెలంగాణలో పార్టీలు, నేతల మధ్య పరస్పర మాటల దాడి పెరుగుతున్న విషయం తెలిసిందే.

# కుల గణనకు చట్టబద్ధత కల్పించాలి

## -బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ డిమాండ్



జడ్చర్ల ఫిబ్రవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);కుల గణన కు చట్టబద్ధత కల్పించి కాలయాపన చేయకుండా కాలపరిమితి విధించి సకాలంలో బీసీ ఉప కులాలగణన సంపూర్ణంగా నిర్వహించి కులాలవారీగా జనాభా లెక్కలు ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ డిమాండ్ చేశారు.జడ్చర్ల మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో బిసి సేన నాయకుల సమావేశంలో కృష్ణయాదవ్ మా ట్లాడుతూ బీసీ కులగణన చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. బీసీ దళపతి రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య 47సంవత్సరాలసుదీర్ఘ పోరాట ఫలితంగానే తెలుగు రాష్ట్రాలలో కులగణన ఏర్పాటుకురాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వచ్చాయని అన్నారు..వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలనికోరారు. గత ప్రభుత్వ హాయం లో బీసీ కార్పొరేషన్, బీసీ ఫెడరేషన్ లకు రాయితీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు అందరికీ వంద శాతం సబ్సిడీతోఆర్థిక సహాయం అందించి ఉపాధి చూపాలని, ప్రతి మండల కేంద్రంలోకాలుష్యరయిత పారిశ్రామిక వాడలు ఏర్పాటుచేసి యువతకుఉపాధిచూపాలనిడిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో బీసీసేన మండలఅధ్యక్షులు బొల్లె వోని నిరంజన్, ప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములు,నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లింగం పేట్ శేఖర్,కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, జిల్లా నాయకులు కుర్వగడ్డ పల్లి గోపాల్, మండల కార్యదర్శి సురభి రఘు,గోపాల్,రాజు, రాం చంద్రయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నేతల ఓటర్ల ప్రలోభ పర్వంపై సీఈసీ ఆగ్రహం వ్యక్తం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: వైసీపీ నేతల ఓటర్ల ప్రలోభ పర్వంపై సీఈసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఫ్యాన్ గుర్తుతో ఓటర్లకు కుక్కర్లు, ఫ్లాస్కులతో పాటు గిఫ్ట్‌లను అందజేస్తున్నట్లు వైసీపీ నేతలపై ఎంపీ రఘురామ ఇచ్చిన ఫిర్యాదుపై సీఈసీ స్పందించింది. నివేదిక పంపాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారితో పాటు రెవెన్యూ, పోలీసు అధికారులకు సీఈసీ లేఖ రాసినట్లు సమాచారం. వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని కూడా సీఈవోకు ఆదేశించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.వైసీపీ నేతలు జోగి రమేశ్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వెల్లంపల్లి శ్రీనివాస్ బహుమతులు పంచడం, చర్చిలలో ప్రచారం చేస్తున్న వీడియోలను కూడా జతచేసి ఎన్నికల కమిషన్‌కు రఘురామ ఫిర్యాదు చేశారు. అధికారులు కూడా వైసీపీ నేతల నుంచి గిఫ్ట్‌లు అందుకుంటున్నారని, ఇది వారి సర్వీస్ రూల్స్‌కు విరుద్ధమని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అధికారులను కూడా వైసీపీ పూర్తి స్థాయిలో ఉపయోగించుకున్నట్లు ఎంపీ తెలిపారు. చర్చిలలో పాస్టర్ల వద్ద వైసీపీకి ఓటు వేయాలని ప్రమాణం చేయించినట్లు జోగి రమేశ్ వీడియోలను సీఈసీకి అందజేశారు. మతం పేరుతో ఓట్లు అడుగుతున్న జోగి రమేశ్‌ను అనర్హునిగా ప్రకటించాలని ఎంపీ రఘురామ డిమాండ్ చేశారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

సంగారెడ్డి, ఫిబ్రవరి 19: (నేటినిజం ప్రతినిధి):ప్రజావాణి



కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 47 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిలో రెవిన్యూ సంబంధిత దరఖాస్తులు 17 , ఇతర శాఖలకు సంబంధించి 30 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు .

# స్కాన్ ఎనర్జీలో భారీ పేలుడు - ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 19:రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలోని స్కాన్ ఎనర్జీ పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది. పనిలో నిమగ్నమైన కార్మికులపై వేడి ద్రవం పడినట్లు సమాచారం. తీవ్రంగా గాయపడిన కార్మికులను చికిత్స కోసం షాద్ నగర్‌కు తరలించారు. ఈ పేలుడుతో పరిశ్రమ మొత్తం దట్టమైన పొగ అలుముకుంది. కార్మికులు భయంతో బయటికి పరుగులు తీశారు. ఫైర్ డిపార్ట్‌మెంట్‌కు సమాచారం అందించడంతో హుటాహుటిన తరలివెళ్లారు. పోలీసులు కూడా అక్కడకు చేరుకుని సహాయ కార్యక్రమాలు చేపట్టారు..

# విజయనగరంలో వైసీపీకి ఊహించని షాక్..

## -వైసీపీకి చెందిన సుమారు ఎనిమిది వేల మందితో వైసీపీ కీలక నేతలు టీడీపీలో చేరిక

విజయనగరం ఫిబ్రవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఏపీలో వైసీపీకి దెబ్బ మీద దెబ్బ పడుతోంది. నేడు విజయనగరంలో వైసీపీకి ఊహించని షాక్ తగిలింది. వైసీపీకి చెందిన సుమారు ఎనిమిది వేల మందితో వైసీపీ కీలక నేతలు టీడీపీలో చేరారు. వైసీపీ నేతలు పిళ్లా విజయ్ కుమార్ , అవనాపు విజయ్ , గాడు అప్పారావు వర్గీయులు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన జెండా ఎత్తారు. నగరంలో తమ అనుచరులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారంతా టీడీపీలో చేరారు. జయనగరం, పార్వతీపురం జిల్లాల టీడీపీ బీసీ నేతలు.. వైసీపీలోకి ఆహ్వానించారు.

# రాజకీయాల్లో ఒంటరిగానే ఉంటా.. మళ్లీ బీజేపీలో చేరబోను ..

## -స్పష్టం చేసిన మాజీమంత్రి గాలి జనార్దనరెడ్డి

బెంగళూరు ఫిబ్రవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రాజకీయాల్లో ఒంటరిగానే ఉంటానని, మళ్లీ బీజేపీలో చేరబోనని కర్ణాటక రాష్ట్రం కొప్పళ జిల్లా గంగావతి ఎమ్మెల్యే, మాజీమంత్రి గాలి జనార్దనరెడ్డి స్పష్టం చేశారు. కొప్పళలో ఆయన మీడియా తో మాట్లాడుతూ.. కాంగ్రెస్ లో చేరడమనేది కలలో కూడా జరగదన్నారు. కాంగ్రెస్ తో సంబంధాలు ఎప్పటికీ ఉండవన్నారు. ప్రధాని మోదీ పాలన అద్భుతమని కొనియాడారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గాలి జనార్దనరెడ్డి మరోసారి బీజేపీలోకి చేరుతారనే ప్రచారం ఇటీవల జోరుగా సాగింది. సీఎం సిద్దరామయ్య శుక్రవారం బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా బీజేపీ, జేడీఎస్ బాయ్‌కాట్ చేసినా జనార్దనరెడ్డి సభలోనే ఉన్నారు. తర్వాత సిద్దరామయ్య, ఉప ముఖ్యమంత్రి శివకుమార్‌తో కలిసి ఫొటోలు దిగారు. దీంతో ఆయన కాంగ్రెస్ వైపు వెళ్తారనే ప్రచారం సాగింది.

# సుప్రీం తీర్పు మీకు వర్తించదా?.. ఏపీ సర్కార్‌ను ప్రశ్నించిన హైకోర్టు

అమరావతి, ఫిబ్రవరి 19 ఫిబ్రవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్‌పై సోమవారం హైకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి, జస్టిస్ సుమతి ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. ఎస్‌జీటీ టీచర్ పోస్టులకు బీఈడీ అభ్యర్థులను కూడా అనుమతించడం సుప్రీంకోర్టు నిబంధనలకు వ్యతిరేకమని పిటిషనర్ న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ వాదించారు. బీఈడీ అభ్యర్థులను అనుమతించడం వలన పది లక్షల మంది డీఎడ్ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. దేశ అత్యున్నత న్యాయస్థానం, ఎన్సీటీఈ నిబంధనలకు పూర్తిగా వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఖాళీల ప్రక్రియ చేపట్టిందని పిటిషనర్ వాదనలు వినిపించారు. తప్పులతడకగా నోటిఫికేషన్ విడుదల చేసి లక్షలాదిమంది జీవితాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆడుకుంటుందని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు.సుప్రీం కోర్టు తీర్పు స్పష్టంగా ఉన్నా బీఎడ్ అభ్యర్థులను ఎలా అనుమతించారని ధర్మాసనం ప్రశ్నించింది. సుప్రీం కోర్టు తీర్పు మీకు వర్తించదా అని వ్యాఖ్యానించింది. ఒక్కసారి సుప్రీం కోర్టు ఆదేశాలు ఇస్తే అవి దేశ వ్యాప్తంగా అమలు కావలసిందే కదా అని ప్రభుత్వ న్యాయవాదిని న్యాయస్థానం ప్రశ్నించింది. ప్రధాన న్యాయమూర్తి సెలవు కారణంగా రేపు (మంగళవారం) ఈ పిటిషన్‌ను విచరిస్తామని హైకోర్టు వెల్లడించారు.

# స్వాతంత్ర్యం సిద్ధించాక సుక్మాలో తొలిసారి ఎగిరిన జాతీయ జెండా

సుక్మా(ఛత్తీస్‌గఢ్) ఫిబ్రవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: దేశంలోని కొన్ని ప్రాంతాలు ఇప్పుటికీ మావోయిస్టులు చెరలో ఉన్నాయి. అలాంటి ఓ ప్రాంతంలో స్వాతంత్ర్యం సిద్ధించాక తొలిసారి జాతీయ జెండా ఎగురవేయడంతో స్థానికులు సంబరాలు జరుపుకున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మాలోని పువర్తి గ్రామంలో ఒకప్పుడు ప్రభుత్వానికి సమాంతరంగా మావోయిస్టులు ప్రభుత్వాన్ని నడిపారు. అక్కడ మావోయిస్టుల ప్రాబల్యాన్ని తగ్గించడానికి భద్రతా బలగాలు పోలీసు శిబిరాన్ని ఏర్పాటు చేశాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలకు వ్యతిరేకంగా.. మావోయిస్టులు దాడులకు ప్లాన్ చేశారు. అయితే భద్రతా దళాల తనిఖీలో మావోయిస్టులు పట్టుబడ్డారు. వారిని అదుపులోకి తీసుకున్న తరువాత పోలీసులు.. గ్రామంలో జెండా ఎగరవేయడానికి ఏర్పాటు చేశారు. అలా.. సోమవారం జాతీయ జెండా ఎగురవేసి అక్కడి ప్రజలకు స్వేచ్ఛా వాయువు అందించారు. మావోయిస్టులు కూరగాయలు పండించే భూమిని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# ఢిల్లీలో ఆదివారంతో ముగిసిన ఆదిమహోత్సవ్ - జాతీయ గిరిజన ఉత్సవం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:గౌరవ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము ప్రారంభించిన వార్షిక ''ఆది మహోత్సవ్ - జాతీయ గిరిజన ఉత్సవం'' 2024 ఫిబ్రవరి 18న ముగిసింది. ట్రైఫెడ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10 నుంచి 18 వరకు రాజధాని నగరం ఢిల్లీలోని మేజర్ ధ్యాన్ చంద్ నేషనల్ స్టేడియంలో తొమ్మిది రోజుల పాటు గిరిజన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, హస్తకళలు, సంస్కృతి, వంటకాలు, వాణిజ్య స్ఫూర్తిని చాటిచెప్పారు.

గిరిజన ఔత్సాహిక పారిశ్రామికవేత్తల్లో స్టార్టప్ సంస్కృతి, ఆర్థిక ఆవిష్కరణలను పెంపొందించే లక్ష్యంతో షెడ్యూల్డ్ తెగల కోసం వెంచర్ క్యాపిటల్ ఫండ్ ను ప్రారంభించడం ఈ ఏడాది ముఖ్యాంశాలు.

ఫిబ్రవరి 13, 2024 న ప్రముఖ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులను ఆకర్షించే బి 2 బి వర్క్ షాప్ మొదటిసారిగా జరిగినందున ఈ కార్యక్రమం నెట్వర్కింగ్ , భాగస్వామ్యానికి కేంద్రంగా కూడా పనిచేసింది.

మార్కెట్ లింకేజీలు, హస్తకళలు, తేనె, చిత్రలేఖనం , కళాఖండాలు మొదలైన వివిధ విభాగాలలో మార్కెట్ లింకేజ్ లను, భాగస్వామ్యాలను పెంపొందించుకోవడానికి కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ), అసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా (అసోచామ్), ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ కులినరీ అసోసియేషన్స్ (ఐ ఎఫ్ సిఏ) 35 కి పైగా ఐటీసీ, పతంజలి, సాగర్ రత్న, , జొమాటో, బ్లింకిట్, షిప్ రాకెట్, హెల్త్ హారిజాన్, బీ సెలబ్రేషన్, హైపర్ప్యూర్, హిమాలయన్ హెర్బ్స్, రూఫ్ టాప్ వంటి ఇండస్ట్రీ లీడర్లు, స్టార్టప్స్, బీ సెలబ్రేషన్, హైపర్ ప్యూర్, హిమాలయన్ హెర్బ్స్, రూఫ్ టాప్ మొదలైనవి ఇందులో చురుగ్గా పాల్గొన్నాయి. గిరిజన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తమ ఉత్పత్తులను ప్రదర్శించడం ద్వారా రాష్ట్ర కార్పొరేషన్, స్వయం సహాయక బృందాలు, వ్యక్తిగత కొనుగోలుదారుల ద్వారా భాగస్వామ్యం, బల్క్ సప్లై దిశగా కొత్త అవకాశాలను తెరిచారు. ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి, ఫలవంతమైన భాగస్వామ్యం కోసం ట్రైఫెడ్ , మంత్రిత్వ శాఖలో ఒక ప్రత్యేక విభాగాన్ని తెరుస్తున్నారు.

ఈ సందర్భంగా గౌరవ మంత్రి శ్రీ అర్జున్ ముండా మాట్లాడుతూ, ఆది మహోత్సవ్ గిరిజన కళాకారుల అసాధారణ ప్రతిభను, కళానైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఒక వేదిక మాత్రమే కాదని, గిరిజన సంస్కృతి, జీవనశైలి, అద్భుతమైన సంప్రదాయాలను ప్రదర్శించే ప్రయత్నం అని అన్నారు. ఈ పథకం మన గిరిజన యువత కొత్త పారిశ్రామికవేత్తలుగా, కొత్త ఉత్పత్తిదారులుగా మారడానికి అవకాశం ఇస్తుంది, ఈ పథకం గిరిజన సాధికారత స్వావలంబన దిశలో ఒక మైలురాయిగా నిరూపించబడుతుంది. ఆదిమహోత్సవం కేవలం పండుగ మాత్రమే కాదు; సాధికారత, ఆర్థిక అభ్యున్నతికి ఇది ఒక వేదిక. వాన్ ధన్ వికాస్ యోజన వంటి కార్యక్రమాల ద్వారా గిరిజన కళాకారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సాధికారత కల్పిస్తూ, వారి నైపుణ్యాలను, ఉత్పత్తులను విస్తృత ప్రేక్షకులకు ప్రదర్శించేందుకు వీలు కల్పిస్తుంది.
.

ఆదిమహోత్సవ్ 2024 భారతీయ గిరిజన సమాజాల గొప్ప సాంస్కృతిక వారసత్వం, వ్యవస్థాపక స్ఫూర్తికి ఒక వేడుక అని గిరిజన వ్యవహారాల కార్యదర్శి శ్రీ విభు నాయర్ అన్నారు.

వనువు సాగు ప్రాంతాల మార్కెటింగ్ కోసం ట్రైఫెడ్, ఐటీసీల మధ్య అవగాహన ఒప్పందం కుదరడం ఇతర కార్పొరేట్ సంస్థలకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ టి ఎఫ్ డి సి, ఆరోగ్య – కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, నైపుణ్య అభివృద్ధి, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ, తపాలా శాఖ , ఐ ఎఫ్ సి ఐ తో సహా వివిధ ప్రభుత్వ విభాగాలు సంస్థలతో సమన్వయం జరిగింది, ఇది పాల్గొనేవారి అనుభవాన్ని మరింత సుసంపన్నం చేసింది.

50,000 మందికి పైగా ప్రజలు ఆది మహోత్సవాన్ని సందర్శించి, ప్రత్యేక గిరిజన వంటకాలను ఆస్వాదించారు. సేంద్రీయ ఉత్పత్తులు, తేనె, వస్త్రాలు , హస్తకళలు, చిత్రలేఖనం , కళాఖండాల ఉత్పత్తులను కొనుగోలు చేసి వారి నిరంతర సౌభాగ్యం , సాంస్కృతిక పరిరక్షణకు దోహదపడ్డారు.

ఈ ఉత్సవం దేశవ్యాప్తంగా ఉన్న గిరిజన సమాజాల కళాత్మక ప్రతిభను కూడా చూపించింది. సుమారు 1100 మంది గిరిజన కళాకారులు, కళాకారులు, వైద్యులు, చెఫ్ లు , సాంస్కృతిక బృందాల భాగస్వామ్యంతో, వైవిధ్యమైన భారతదేశ గిరిజన జనాభా వస్త్రధారణ,అద్భుతమైన హస్తకళలు చేనేత వస్త్రాల నుండి మంత్రముగ్ధులను చేసే చిత్రాలు, ఆభరణాలు, చెరకు, లోహ హస్తకళలు, వెదురు ఉత్పత్తుల వరకు భారతదేశ గిరిజన ప్రజల వైవిధ్యమైన సంస్కృతీ సంప్రదాయాలకు ఈ ఉత్సవం వస్త్రధారణకు ప్రాతినిధ్యం వహించింది. 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన ఈ కళాకారులు తమ అసాధారణ కళానైపుణ్యాన్ని ప్రదర్శించడమే కాకుండా ప్రతి కళాఖండంలో అల్లిన చెప్పలేని కథలను పంచుకున్నారు. వీరిలో, 676 మంది గిరిజన ఇష్టవబితి వృత్తుల వారు, కళాకారులు , 19 రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన గిరిజన వంటవారు తమ ప్రత్యేక ప్రతిభ , అద్భుత వంటకాలతో ఉత్సవాలను సుసంపన్నం చేశారు, గిరిజన వంటకాల పసందైన రుచులతో సందర్శకులకు గొప్ప ఇంద్రియ అనుభూతిని అందించారు.

10 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 21 ప్రత్యేకించి బలహీనమైన గిరిజన సమూహాల (పివిటిజి) ప్రత్యేక సాంస్కృతిక వారసత్వానికి ప్రదర్శనగా పిఎం జన్ మన్ పెవిలియన్ ఈ ఉత్సవంలో మరొక ప్రత్యేకత. వాన్ ధన్ ఉత్పత్తులకు అంకితమైన ప్రత్యేక పెవిలియన్ 14 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుండి 47 వాన్ ధన్ వికాస్ కేంద్రాలకు వేదికను అందించింది, ఇది గిరిజన వర్గాలలో స్థిరమైన జీవనోపాధి, వ్యవస్థాపకతను మరింత ప్రోత్సహించింది. వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ పరిధిలోని స్మాల్ ఫార్మర్ అగ్రి బిజినెస్ కన్సార్టియం ప్రమోట్ చేసిన 10 గిరిజన ఎఫ్ పి ఒలు తమ ప్రత్యేక ఉత్పత్తులను ప్రదర్శించాయి.

నార్త్ జోన్ సెంట్రల్ కల్చరల్ సెంటర్ ద్వారా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 400 మందికి పైగా గిరిజన కళాకారులు గిరిజన ఆచారాలు, పంటకోతల పండుగలు, వారి ప్రత్యేక సంప్రదాయాలకు సంబంధించిన ఆకర్షణీయమైన ప్రదర్శనలను సాయంత్రం వేళల్లో ప్రదర్శించారు..

రూ. 1.80 కోట్లకు పైగా నగదు విక్రయాలు, ఓపెన్ నెట్ వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్ డి సి) నెట్ వర్క్ లలో తొలిసారిగా 170 మంది గిరిజన కళాకారులు డిజిటల్ ప్లాట్ ఫామ్ పై అడుగుపెట్టారు. వ్యాపార విస్తరణకు సోషల్ మీడియా ప్లాట్ ఫాం ల వినియోగంపై శిక్షణ కూడా ఇచ్చారు. ఇంకా, నెట్ వర్కింగ్ పార్టిసిపెంట్స్ ద్వారా 90 మంది అమ్మకందారులు నమోదు చేసుకున్నారు, వ్యాపార విస్తరణ కోసం సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లను ఉపయోగించుకోవడంపై మెటా ప్రతినిధులు మార్గదర్శకత్వం అందించారు. మెట్రోపాలిటన్ కన్జ్యూమర్ బేస్ అవసరాలకు సంబంధించిన ఉత్పత్తుల రూపకల్పనలో సహాయపడటానికి ఢిల్లీలోని డిపార్ట్మెంట్ ఆఫ్ డిజైన్ ఐఐటి గిరిజన కళాకారులకు వర్క్ షాప్ నిర్వహించింది.

ఆది మహోత్సవ్ సందర్భంగా గిరిజన కళాకారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సమగ్ర సహకారం అందించేందుకు పలు ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, సంస్థలు భాగ స్వామ్యం వహించాయి. గిరిజన లబ్ధిదారులకు వర్క్ షాప్ నిర్వహించడం ద్వారా గిరిజన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ట్రైబల్ స్టార్టప్ లతో సహా షెడ్యూల్డ్ తెగలకు అందుబాటులో ఉన్న వివిధ పథకాలు, ఆర్థిక సహాయం గురించి ఎన్ ఎస్ టి ఎఫ్ డి సి సమాచారం అందించింది. 150 ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్లు (ఎ బి హెచ్ ఎలు), 61 ఆయుష్మాన్ భారత్ కార్డులకు ఆన్-స్పాట్ కౌంటర్లను ఏర్పాటు చేయడానికి ఆరోగ్య , కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయపడింది. స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ప్రైజ్ మంత్రిత్వ శాఖ గిరిజన చేతివృత్తుల వారికి మార్కెటింగ్ లింకేజీలు, డిజిటల్ మార్కెటింగ్ , ఆన్ లైన్ రుణాలపై దృష్టి సారించి మూడు రోజుల వర్క్ షాప్ ను నిర్వహించింది. తపాలా శాఖ గిరిజన స్టాంపులు సహా మారుమూల గిరిజన ప్రాంతాలలో పథకాలను ప్రదర్శించింది. ఇంకా పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, పోస్టాఫీస్ సేవింగ్స్ స్కీమ్స్, ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ లపై సమాచారాన్ని అందించింది. ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ఖాతాలు, పొదుపు ఖాతాలు, సుకన్య ఖాతాలు, యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్, ఇండియా పోస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ సహా వివిధ సేవలను అక్కడికక్కడే ప్రాసెస్ చేయడంతోపాటు, ఆధార్ వివరాల అప్ డేట్ వంటి సేవలను అందచేసింది. గిరిజన లబ్ధిదారులను ఈ పథకం ద్వారా లబ్ధి పొందేలా ప్రోత్సహించడం, షెడ్యూల్డ్ తెగలలో వ్యవస్థాపకత, స్టార్టప్ సంస్కృతిని ప్రోత్సహించడం లక్ష్యంగా కొత్తగా ప్రారంభించిన పథకం “ఎస్ టి వెంచర్ క్యాపిటల్ ఫండ్” పై ఐ ఎఫ్ సి ఐ వర్క్ షాప్ నిర్వహించింది. ఆర్థిక, ఆరోగ్య సంరక్షణ, నైపుణ్యాభివృద్ధి, తపాలా సేవలు, వ్యవస్థాపకత వంటి అంశాలను కవర్ చేస్తూ గిరిజన సమాజాలకు సమగ్ర మద్దతును అందించడం, తద్వారా వారి సామాజిక-ఆర్థిక అభివృద్ధి , సాధికారతను పెంపొందించడం ఈ సమ్మేళనాల లక్ష్యం.

# వికారాబాద్ జిల్లాలోకి విజయ సంకల్పయాత్ర.. కొండా విశ్వేశ్వరరెడ్డి




హైదరాబాద్, ఫిబ్రవరి 19: విజయ సంకల్ప యాత్రలో భాగంగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ మంగళవారం వికారాబాద్ జిల్లాకు విచ్చేస్తున్నట్టు చేవెళ్ల మాజీ ఎంపీ, బీజేపీ నాయకులు కొండా విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధురితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ? మూడు రోజులపాటు ఈ విజయసంకల్ప యాత్ర కొనసాగుతుందని తెలిపారు.

మంగళవారం తాండూర్, వికారాబాద్ లో ఈ యాత్ర కొనసాగుతుందని, ముగింపు రోజున శేరిలింగంపల్లిలో బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, నాయకులు కేపీ రాజు, వివేకానంద రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, నరోత్తం రెడ్డి, విజయరాజ్, శ్రీరాములు, బసవలింగం, గోవర్ధన్, పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు..



ఖమ్మం, ఫిబ్రవరి 19:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం గాంధీచౌక్ నందు వీర్ మరాఠా గోల్డ్ అండ్ సిల్వర్ రిఫినరీ అసోసియేషన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కమర్థపు మురళి, కార్పొరేటర్ రాంమోహన్ రావు, 3 టౌన్ ఎస్ఐ, ఖమ్మం బులియన్ అసోసియేషన్ పెద్దలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష కార్యదర్శులు పాలకవర్గం, ఎన్సిసి ఆర్మీ సోల్జర్స్,ఆర్ ఎస్ ఎస్ సభ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసారు.

ఈ కార్యక్రమంలో వీర్ మరాఠా అసోసియేషన్ అధ్యక్షులు కె.రాందాస్ కార్యదర్శి జి.శివాజి, సభ్యులు ఎం.మోహన్, జి.నారాయణ, డి.రమేష్, డి.అశోక్ అండ్ యూత్ టీమ్ ఎం.ప్రవీణ్, జి.ప్రమోద్, జి.ప్రవీణ్, డి.పరశురాం, తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీకి శివసేన ఘనంగా నివాళ్ళు




హైదరాబాద్ ఫిబ్రవరి 19(ఎక్స్ ప్రెస్ న్యూ స్); హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా నారాయణగూడ చౌరస్తా లో ఆ మహానుభావునికి శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధనా కార్యదర్శి ఏ సుదర్శన్ నేతృత్వం లో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏ సుదర్శన్ మాట్లాడుతూ ప్రతి ఒక్క హిందువు రాబోయే రోజులలో చత్రపతి శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకోవాలని మనస్ఫూర్తిగా హిందువులకు కోరారు. ఈ కర్యరమం లో నర్సింగ్ గౌడ్ బీజేపీ హిమాయత్ నగర్ డివిజన్ అధ్యక్షులుగౌట్ గణేష్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏన్ ఐ అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి వరుస షాక్‌లు..పార్టీని వీడుతున్న సీనియర్ నేతలు ?

న్యూఢిల్లీ ఫిబ్రవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. గతంలో సీఎంలుగా, కేంద్ర మంత్రులుగా చేసిన సీనియర్ నేతలు ఒక్కొక్కరిగా ఆ పార్టీకి గుడ్‌బై చెబుతున్నారు. ఇటీవలి కాలంలో మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చవాన్, మాజీ ఎంపీ మిలింద్ దేవ్‌రా వంటి నేతలు కాంగ్రెస్‌ను వీడగా.. తాజాగా ఆ జంపింగ్ లిస్టులో మధ్యప్రదేశ్ మాజీ సీఎం కమల్‌నాథ్‌తోపాటు పార్టీలో సీనియర్ నేతగా ఉన్న ఎంపీ మనీశ్ తివారీ పేర్లు కూడా రాజకీయ వర్గాల్లో గట్టిగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం పంజాబ్‌లోని ఆనంద్‌పూర్ లోక్‌సభ నియోజకవవర్గ ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న తివారీ.. బీజేపీతో టచ్‌లో ఉన్నారని, ఆయన లోక్‌సభ ఎన్నికలకు ముందే కాంగ్రెస్‌ను వీడి బీజేపీతో చేరనున్నారనే వార్తలు గుప్పుమన్నాయి. మనీశ్ తివారీ బీజేపీ టికెట్‌పై లూథియానా స్థానం నుంచి పోటీచేసేందుకు ఆసక్తి చూపుతున్నారనే ప్రచారం జరుగుతున్నది.

## ఢిల్లీ చేరుకొన్న కమల్‌నాథ్ వర్గం ఎమ్మెల్యేలు

బీజేపీలో చేరేందుకు మాజీ సీఎం కమల్‌నాథ్ తన కుమారుడు, ఎంపీ నకుల్‌నాథ్‌తో కలిసి ఢిల్లీ చేరుకొన్నారని ఓవైపు ప్రచారం జరుగుతుండగా.. ఇందుకు బలం చేకూర్చేలా కీలక పరిణామం చోటుచేసుకొన్నది. కమల్‌నాథ్‌కు విధేయులుగా భావించే మధ్యప్రదేశ్‌కు చెందిన ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆదివారం ఢిల్లీ చేరుకొన్నారు. చింధ్వారా రీజియన్‌కు చెందిన వీరంతా కమల్‌నాథ్‌తో కలిసి కమలం పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ క్యాంపులో మాజీ మంత్రి లఖన్ గంగోరియా కూడా ఉన్నట్టు తెలుస్తున్నది. వీరంతా కాంగ్రెస్ అగ్రనేతల ఫోన్లకు స్పందించడం లేదని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. మధ్యప్రదేశ్‌లో 20 మందికి పైగా పార్టీ ఎమ్మెల్యేలను తమ వెంట తీసుకెళ్లేందుకు కమల్‌నాథ్ వర్గం ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తున్నది.

## కాంగ్రెస్ నుంచి బయటకు సీనియర్లు

కాంగ్రెస్ పార్టీ నుంచి సీనియర్ నేతలు వరుసకట్టి బయటకు వెళ్తున్నారు. మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చవాన్‌తో సహా గత పదేండ్లలో ఏకంగా తొమ్మిది మంది మాజీ ముఖ్యమంత్రులు హస్తానికి రాంరాం చెప్పారు. ఈ జాబితాలో అమరిందర్ సింగ్(పంజాబ్), గులాం నబీ ఆజాద్(జమ్ముకశ్మీర్), విజయ్ బహుగుణ(ఉత్తరాఖండ్), అజిత్ జోగి(చత్తీస్‌గఢ్), ఎస్‌ఎం కృష్ణ(కర్ణాటక), నారాయణ్ రాణే(మహారాష్ట్ర), గిరిధర్ గమాంగ్(ఒడిశా) ఉన్నారు. అశోక్ చవాన్ గత వారం కాంగ్రెస్‌ను వీడగా.. గత నెల జనవరిలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌కు సన్నిహితుడు, మాజీ ఎంపీ మిలింద్ దేవ్‌రా కూడా బయటకు వెళ్లిపోయారు. పార్టీ నాయకత్వం నుంచి గాంధీ కుటుంబం తప్పుకొని, ఇతర నేతలకు అవకాశం ఇవ్వాలని 2022లో డిమాండ్ చేసిన సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి కపిల్ సిబల్.. తర్వాత రెండు నెలలకే కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పారు. ఇంకా ఆ పార్టీని వీడిన వారిలో పంజాబ్ మాజీ పీసీసీ అధ్యక్షుడు సునీల్ జక్కర్, జ్యోతిరాదిత్య సింధియా, సుస్మితా దేవ్, ఆర్పీఎన్ సింగ్, అశ్విని కుమార్, హార్దిక్ పటేల్ వంటి నేతలు ఉన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో వేణుమాధవ్



మహబూబాబాద్: పెద్దవంగర మండలంలోని పోచంపల్లి, అవుతాపురం, వెూత్య తండా గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పథకము పనులను ఎంపీడీవో వేణువాధవ్ పరిశీలించడం జరిగినది.

ఎంపీడీవో కూలీలతో మాట్లాడుతూ ప్రతి కుటుంబము 100 రోజులు పూర్తి చేయాలని, ప్రతిరోజు 272 దినసరి వేతనము వచ్చే విధంగా మార్కింగ్ ప్రకారం పని చేయాలని కూలీలకు సూచనలు ఇవ్వడం జరిగింది. వారి వెంట టెక్నికల్ అసిస్టెంట్లు సూధగాని యాకయ్య, సురేష్, సుమన్,పంచాయతీ కార్యదర్శులు భరత్ ,సురేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ సోమలక్ష్మి ఉన్నారు.

# పోలీస్ కమిషనర్ ని కలిసిన ఖమ్మంరూరల్, ట్రాఫిక్ ఏసీపీలు



ఖమ్మం, ఫిబ్రవరి 19:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం రూరల్ ఏసీపీగా భాద్యతలు స్వీకరించిన బి.తిరుపతిరెడ్డి..ట్రాఫిక్ ఏసీపీగా భాద్యతలు స్వీకరించిన బి. శ్రీనివాసులు సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

# మార్చి15వ తేదీ తర్వాత పేటీఎం అకౌంట్‌లో డిపాజిట్,క్రెడిట్, టాప్ అప్ కుదరదు

### –తాజాగా ఆర్బీఐ కొత్త సర్క్యులర్ జారి

హైదరాబాద్ ఫిబ్రవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ):: పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆర్బీఐ ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 29వ తేదీ నుంచి తమ అకౌంట్‌లోకి కొత్త డిపాజిట్లను తీసుకోరాదు అని పేటీఎంకు ఇటీవల ఆర్బీఐ ఆదేశించింది. అయితే ఆ డెడ్‌లైన్‌ను మార్చి 15వ తేదీ వరకు పొడిగించారు. మార్చి 15వ తేదీ తర్వాత పేటీఎం అకౌంట్‌లో డిపాజిట్ కానీ, క్రెడిట్ కానీ, టాప్ అప్ కానీ కుదరదని తాజా సర్క్యులర్‌లో ఆర్బీఐ పేర్కొన్నది. ఫాస్టాగ్ రీఛార్జ్‌లు కూడా చేసుకోవద్దు అని ఆర్బీఐ తన ప్రకటనలో వెల్లడించింది. ప్రస్తుతం పేటీఎం ఫాస్టాగ్ లో బ్యాలెన్స్ ఉన్నవాళ్లు.. టోల్ ప్లాజాల వద్ద తమ అకౌంట్‌లో ఉన్న అమౌంట్‌ను వాడుకోవచ్చు. కానీ మార్చి 15వ తేదీ తర్వాత మాత్రం ఆ అకౌంట్‌లో ఎటువంటి టాప్ అప్‌ను అనుమతి ంచరు. పేటీఎం ఫాస్టాగ్‌ను డీయాక్టివేట్ చేసుకునేందుకు 1800-120-4210 నెంబర్‌కు ఫోన్ చేసి మీ మొబైల్ నెంబర్, వెహికిల్ రిజిస్ట్రేషన్ నెంబర్ ఇవ్వాల్సి ఉంటుంది. పేటీఎం కస్టమర్ సపోర్ట్ ఏజెంట్ మీ ఫాస్టాగ్ క్లోజర్‌ను కన్ఫార్మ్ చేస్తారు. పేటీఎం యాప్ ద్వారా కూడా ఫాస్టాగ్‌ను డీయాక్టివేట్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో కొత్తగా ఫాస్టాగ్ కొనాలనుకునేవాళ్లు.. ముందుగా తమ ఫోన్‌లో మై ఫాస్టాగ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆ తర్వాత బయ్ ఫాస్టాగ్ లింక్‌ను క్లిక్ చేయాలి. ఫాస్టాగ్ కొన్న తర్వాత అది మీ ఇంటి అడ్రెస్‌కు డెలివరీ అవుతుంది. ఒక్క వాహనానికి ఎక్కువ సంఖ్యలో ఫాస్టాగ్‌లను అనుమతించరు. లేటెస్ట్ ఫాస్టాగ్‌ను మాత్రమే అనుమతిస్తారు. అది మాత్రమే యాక్టివ్‌గా ఉంటుంది.

# ఆడబిడ్డల హక్కులను తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్ పార్టీ

### – బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్ ఫిబ్రవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : ఆడబిడ్డల హక్కులను కాంగ్రెస్ పార్టీ తుంగలో తొక్కుతున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంగా చెబుతూ ఏర్పడిన కొత్త ప్రభుత్వంలో ఆడబిడ్డలకు తీరని అన్యాయం జరుగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల స్ఫూర్తిని పక్కనబెడుతూ సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు సమాంతర రిజర్వేషన్లు అంటూ కొత్త జీవో తీసుకురావడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు తీరని అన్యాయం జరుగుతుందని వెల్లడించారు. ఈ అంశంపై జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ వైఖరి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఆమె లేఖ రాశారు. 'గత ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలను తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు నమ్మి మీ పార్టీకి పెద్ద ఎత్తున ఓట్లు వేసి ప్రభుత్వంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. ఆ నాడు తెలంగాణ విద్యార్థినుల చావులతో సహా అనేక అంశాలను అనవసరంగా రాజకీయం చేసి.. విద్యార్థుల్లో భయాందోళనను కల్పించి ఓట్లు కూడగట్టుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ఓ ప్రత్యేక శైలిని అవలంభించింది. అధికారంలోకి రాగానే ఎన్నో ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా వచ్చిన ఆడబిడ్డల హక్కులను తుంగలో తొక్కుతోంది. 1996లో అనేక పోరాటాల ఫలితంగా మహిళలకు ఉపాధి అవకాశాల్లో 33.3 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో నంబర్ 41, 56 జారీ అయ్యాయి. దీనికి 1992లో సుప్రీంకోర్టు ఇచ్చిన ఇందిరా సాహ్ని తీర్పు కూడా ఎంతో తోడ్పాటునిచ్చింది. ఆ తర్వాత రాజ్యంగబద్ధంగా మహిళలకు రోస్టర్ పాయింట్లతో కూడిన హారిజాంటల్ రిజర్వేషన్లు కల్పించారు. మన దేశంలో సామాజిక రిజర్వేషన్లు ఎలా అయితే ఉన్నాయో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కచ్చితంగా అమలు చేసే పద్ధతి నడుస్తోంది. మహిళలకు అవకాశాలు లేక, విద్యా ప్రమాణాలు అందుకోలేక కొన్నేండ్లపాటు కోల్పోయినప్పటికీ క్యారీ ఫార్వర్డ్ అవుతూ వస్తోంది. ఇన్నేళ్ల నుంచి సాగుతున్న ఈ పద్ధతిని ఇటీవల రాజస్థాన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పరిగణలోకి తీసుకొని తెలంగాణలో మీ గ్యారెంటీతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల హక్కులను కాలరాస్తూ జీవో 41, 56ను రద్దు చేస్తూ ఈ నెల 10న కొత్తగా జీవో 3ను తీసుకువచ్చింది. రాజస్థాన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీచేసినా.. తాము మహిళల హక్కులను హరించబోమని 2023 జనవరిలో కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఎవరితో సంప్రదింపులు జరపకుండా మహిళల హక్కులకు భంగం కలిగిస్తూ ఈ నెల 6న రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్‌ను ఉపసంహరించుకుంది. తద్వారా మహిళల హక్కులను సంపూర్ణంగా, శాశ్వతంగా హరిస్తూ రోస్టర్ పాయింట్లు లేకుండా హారిజాంటల్ పద్ధతిలో రిజర్వేషన్లను కల్పిండానికి జీవో 3ను ప్రభుత్వం జారీ చేసింది. ఇది మహిళల ఉద్యోగావకాశాలకు శరాఘాతంగా నిలవనుంది. ఉదాహరణకు ఈ ఏడాది దాదాపు 2 లక్షల 50 వేల మంది ఇప్పటికే టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో నమోదుచేసుకున్నారు. వారిలో లక్ష మంది ఆడబిడ్డలు ఉన్నారు. ఈ ఏడాది 2 లక్షల కొలువులు ఇస్తామని ప్రభుత్వం చెబుతున్నది. అంటే 33.3 శాతం రిజర్వేషన్ల మేరకు కనీసం 66 వేల మంది ఆడబిడ్డలకు ఉద్యోగాలు కచ్చితంగా రావాలి. అదనంగా మరింత మంది మహిళలకు ఉద్యోగాలు లభించాలి. అదే ఈ రిజర్వేషన్ల స్ఫూర్తి. దీనిని పక్కనబెడుతూ సీఎం రేవంత్ రెడ్డి కొత్త జీవో తీసుకురావడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ప్రభుత్వ నిర్ణయం వల్ల ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు తీరని అన్యాయం జరుగుతుంది. ఒక ఆడబిడ్డగా, ఆడబిడ్డల హక్కుల కోసం మాట్లాడే వ్యక్తిగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నాను. ఈ అంశంపై జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ వైఖరి ఏమిటో చెప్పాలి. సుప్రీంకోర్టు తీర్పును పాటించబోవమంటూ బీహార్, కర్ణాటక రాష్ట్రాలు జీవో లు జారీ చేశాయి. కానీ తెలంగాణలో మాత్రం మీ గ్యారెంటీతో ఇందిరమ్మ రాజ్యంగా చెబుతూ ఏర్పడిన కొత్త ప్రభుత్వంలో ఇంటి ఆడబిడ్డలకు తీరని అన్యాయం జరుగుతోంది. ఈ విషయంలో జోక్యం చేసుకొని ఆ జీవోను తక్షణమే వెనక్కి తీసుకునేలా ముఖ్యమంత్రికి ఆదేశాలు జారీ చేయాలి' అని విజ్ఞప్తి చేశారు.

# కుష్టు వ్యాధిగ్రస్తులను సెల్ఫ్ కేర్ కిట్లు పంపిణీ



హైదరాబాదు ఫిబ్రవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్ స్);: ప్రథమ దశలో కుష్టు వ్యాధిగ్రస్తులను కనుగొని బహుళ ఔషధ చికిత్స ద్వారా స్పష్టత చేకూర్చుటయే కాక అంగవైకల్యాన్ని పూర్తిగా నిర్మూలించవచ్చు అని మదర్ మేరీ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ సాయి చౌదరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి ఏ దశలోనైనా బహుళ ఔషధ చికిత్స ద్వారా పూర్తిగా నయం అవుతుంది అని, అయితే వ్యాధిగ్రస్తులలో కలిగిన అంగవైకల్యం ఒక్కొక్కసారి శాశ్వతంగా వైకల్యం కావచ్చు అని సాయి చౌదరి పేర్కొన్నారు. నేడు హయత్ నగర్ లెప్రసీ కాలనీ యందు కుష్టు వ్యాధిగ్రస్తులకు సెల్ఫ్ కేర్ కిట్లును ఇవ్వటం జరిగిందని తెలిపారు. అందువలన బహుళ ఔషధ చికిత్సకాలం పూర్తయిన తర్వాత కూడా వ్యాధిగ్రస్తులు వ్యాధి నుండి స్వస్థత పొందినప్పటికీ శాశ్వతంగా వైకల్యం కారణంగా వీరికి జీవితాంతము ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సేవలు అవసరం ఉంటాయి అని సాయి చౌదరి తెలిపారు. అంతేకాకుండా సవరించబడిన 2013 నాటి అంగవైకల్య చట్టప్రకారము అన్ని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు పొందుటకు వీరు అర్హులే అని, అందుకే అటు ప్రభుత్వము, ఇటు స్వచ్ఛంద సేవా సంస్థలు వీరికి వివక్షతతో చూడకుండా చేయుత అందిస్తున్నాయని, అప్పుడే కుష్టు వ్యాధిని పారద్రోలి విజయమును సాధించిన వారం అవుతాము అని మదర్ మేరీ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ సాయి చౌదరి అన్నారు.

# 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను జీహెచ్ఎంసీ బడ్జెట్ రూ.8437 కోట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం సోమవారం ఉదయం ప్రారంభమైంది. ఈ సందర్భంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను జీహెచ్ఎంసీ బడ్జెట్ రూ.8437 కోట్లుగా ఖరారు చేశారు. అలాగే రెవెన్యూ ఆదాయం రూ.5938 కోట్లు, రెవెన్యూ వ్యయం రూ.3458 కోట్లు, రెవెన్యూ మిగులు రూ.2,480 కోట్లు, కాపిటల్ నిధులు రూ.1,999 కోట్లు, కాపిటల్ వ్యయం రూ. 4,479 కోట్లుగా జీహెచ్ఎంసీ తెలిపింది. అలాగే హౌసింగ్ కోసం ప్రత్యేకంగా రూ.500 కోట్లు కేటాయించినట్లు జీహెచ్ఎంసీ వెల్లడించింది.

# హెల్ టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యం లో నెలవారీ రేషన్ పంపిణి




రంగా రెడ్డి ఫిబ్రవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); హెల్ టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకుమాను జ్యోతి ఆద్వర్యం లో ఉపపర్ పల్లి లో ఇళ్ళల్లో పనిచేసుకొని జీవిచే మహిళలకు నెలవారీ రేషన్ అందించారు. ఈ సందర్భంగా కాకుమాను జ్యోతి మాట్లాడుతూ ఇళ్ళల్లో పనిచేసుకొని జీవించ మహిళలకు మానవతా దృక్పదం తో తమ ఛారిటబుల్ ట్రస్ట్ నెలవారీ రేషన్ ను అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కే.ప్రవీణ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు హాజరయ్యారు.

# ఎస్సై, ఎంపీడీఓని మర్యాద పూర్వకంగా కలిసిన పాత్రికేయ మిత్రులు

మహబూబాబాద్, ఫిబ్రవరి 19:(నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండల కేంద్రములో స్థానిక ఎస్సై మహేష్ మరియు ఎంపీడీవో వేణుమాధవ్ లను నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పెద్దవంగర ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో విలేకరులు కందుల శ్రీశైలం, గుల్లపల్లి సదానందం, సుధగాని యాకయ్య, పల్లపు శ్రీనివాస్, బాలాజీ, వేణు ,రాజు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ శాఖకు మంత్రిని వెంటనే కేటాయించాలి

### – దామల సత్యం, కూరెళ్ళ మోహన్

ఖమ్మం, ఫిబ్రవరి 19:(నేటినిజం ప్రతినిధి): ప్రభుత్వం వెంటనే సంక్షేమ శాఖకు మంత్రిని కేటాయించాలి తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దామల్ల సత్యం, కూరెళ్ళ మహేష్ ప్రభుత్వాన్ని కోరా రు.

తెలంగాణ రాష్ట్రంలో సోషల్ వెల్ఫేర్ గురుకులాలలో విద్యార్థినిల వరుస ఆత్మహత్యలు, మొన్న భువనగిరి నేడు ఇమామ్ పేట గురుకులాలలో జరిగిన ఘటనలు చాలా బాధాకరంగా ఉన్నది. ఇప్పటికైనా పాలకులు మేల్కొని సంక్షేమ గురుకులాల పట్ల కమిటీ వేసి పిల్లల మరణాలకు గల కారణాలను విశ్లేషించి గురుకులాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పరీక్షల సమయంలో విద్యార్థుల మరణాలు చాలా బాదకరం కాబట్టి ఇప్పటికైనా ఎంతో ప్రాముఖ్యమైన సంక్షేమ శాఖకు మంత్రిని కేటాయించకపోవడం చాలా బాధాకరమని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, వ్యవస్థాపక అధ్యక్షులు కూరెళ్ల మహేష్ ఒక ప్రకటనలో తెలిపినారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చనిపోయిన విద్యార్థులకు న్యాయం చేసే దిశగా, పరీక్షల సమయంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంక్షేమ శాఖ కార్యదర్శి అన్ని గురుకులాల ప్రిన్సిపల్ లకు సరైన గైడెన్స్ ఇవ్వాలని తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరుచున్నది.

# ప్రజాసమస్యల పరిష్కారంకోసం పోలీస్ ఆధ్వర్యంలో గ్రీవెన్స్



ఖమ్మం, ఫిబ్రవరి 19:(నేటి నిజం ప్రతినిధి): పెట్టుబడులు పెడితే రెట్టింపు నగదు చెల్లస్తామని నమ్మబలికే స్కీమ్ ల పట్ల అప్రమత్తంగా వుండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. బాధితుల ఫిర్యాదులలో ఇన్వెస్ట్మెంట్ స్కీం పేరుతో లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టిన దివ్యాంగులను మోసం చేశారని నగరానికి చెందిన పలువురు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 25 మంది బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీస్ కమిషనర్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులలో అధికంగా భూ వివాదాలు, కుటుంబ, వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలు, భార్యభర్తల సమస్యలపై వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సంబంధిత పోలీస్ అధికారులకు ఆదేశించారు.

అక్షరయాన్
తెలుగు విమెన్ రైటర్స్ ఫౌండేషన్
నిర్వహణలో
అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సంబురం
ముఖ్య అతిథి : మాన్యశ్రీ సిహెచ్.విద్యాసాగర్ రావు గారు, పూర్వ గవర్నర్, మహారాష్ట్ర
ఆత్మీయ అతిథి : శ్రీమతి జొన్నలగడ్డ స్నేహజ గారు, రీజనల్ పాస్‌పోర్ట్ ఆఫీసర్, హైదరాబాద్
విశిష్ట అతిథి : 'లోక కవి' శ్రీ అందెశ్రీ గారు, పంపకవి పురస్కార గ్రహీత
అధ్యక్షులు : అయినంపూడి శ్రీలక్ష్మి అక్షరయాన్ వ్యవస్థాపకురాలు
సాదర స్వాగతం
21 ఫిబ్రవరి 2024, ఉ॥ 10.00 గం॥లకు
టూరిజం ప్లాజా హోటల్, బేగంపేట్, హైదరాబాద్

